VISALAANDHRA Phone 3301 ఉదయం ** Regd No; H 230

విశాలాంధ్ర

702763

సంపుటి 18, సంచిక 96] విజయవాడ 4—7—1968 గురువారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచి. 15 పైసలు

	ఏజంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలలకు	రు. 22-00	....	రు. 29-00
3 నెలలకు	రు. 11-25	....	రు. 14-50
నెలకు	రు. 3-75	....	రు. 4-00

ఆంధ్రప్రాంతంలోని లక్షలాది కౌలుదార్లకు ప్రయోజనం కల్గించలేని రూపంలో కొత్త బిల్లు

తెలంగాణా కౌల్దారీ చట్టాన్ని ఆంధ్రప్రాంతానికి వర్తింపజేసే బిల్లుపై శాసన సభ్యుల విమర్శ

హైదరాబాదు, జూలై 3

ఆంధ్రప్రాంతంలో తెలంగాణా కౌల్దారీ హక్కుల బిల్లును విస్తరింపచేయటంలో ఇంత ఆలస్యం జరిగినందువల్ల ఇప్పటికే ఎంతోమంది పేద కౌల్దారులు భూముల నుండి బలవంతంగా వెళ్ళగొట్టబడ్డారు. ఎన్నో భూముల మార్పిడులు జరిగిపోయాయి. అని నేటి శాసనసభలో కమ్యూనిస్టుసభ్యులు శ్రీ తీగల సత్యనారాయణరావు నిశితంగా విమర్శించారు

ఇంతకుపూర్వమే ఈ బిల్లువచ్చి ఉంటే కొంత లాభం జరిగేదనీ అయితే ఇప్పుడది వ్యర్థమనీ ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా) కౌల్దారీ వ్యవసాయ భూముల పరిరక్షణ బిల్లుపై ప్రతిపక్ష సభ్యుల సందర్భంగా తర్కలో పాల్గొంటూ ఆయన పై విధంగా విమర్శించారు.

ఈ బిల్లు ఇప్పుడు లక్షలాది కౌల్దారులకు లాభం చేకూర్చుతుందని చెప్పుకుంటున్నప్రచారం తప్ప వేరేమీ కాదన్నారు.

మంత్రి శ్రీ వి. వి. రాజా తర్కకు సమాధానమిస్తూ ఈ బిల్లు ఆలస్యమైందనీ ఈ మధ్యకాలంలో ఎంతోమంది భూములనుండి వెళ్ళగొట్టబడినారనీ అంగీకరించారు.

ఈ బిల్లు వివరాలను గూర్చి తెలియచేస్తూ తెలంగాణాలో ప్రస్తుతం అమలులో ఉన్న భూముల విషయంలో ఆక్రమణ, యాజమాన్యం తదితర హక్కులను రికార్డు చేసే పనానాన్ని ఆంధ్ర ప్రాంతాలకు కూడా విస్తరించటమే ఈ బిల్లుద్దేశమని మంత్రి చెప్పారు.

కౌల్దారులు తనిఖీపై ప్రభుత్వం నుండి సహకార సంఘాలనుండి తనిఖీ బ్యాంకుల నుండి కూడా అప్పులు పొందేందుకు ఈ బిల్లు ద్వారా అవకాశం కల్పించబడుతుందన్నారు.

భూస్వాముల వత్తిడికి లోనై కౌల్దారులు భూములు వదులు కోవటాన్ని ఏ విధంగా అడ్డుకోలేమో అని ప్రభుత్వం ఎరిగి ఉన్నదని అయన చెప్పారు.

ఆగస్టు 15 నుండి అమలులోకి రానున్న ఈ చట్టంలోని 38 వ ఎజెండా ప్రకారం ఒక కుటుంబానికి సంబంధించినంతవరకు రక్షిత కౌల్దారులను యజమాన్య హక్కులు మంజూరు చేయబడకుండా మిగిలినభూమి విషయంపై మిగిలిన కౌల్దారులకు ఈబిల్లుమూలంగా ప్రయోజనం కల్గుతుందనీ మంత్రి వివరించారు. ఈ బిల్లును ప్రాంతీయ కమిటీ పరిశీలనకై పంపడం జరిగింది.

అంతకుముందు ప్రశ్నోత్తరాల విమర్శిస్తూ హైదరాబాదు కౌల్దారీ చట్టాన్ని ఆంధ్ర ప్రాంతానికి విస్తరించే చర్యలకు తిరస్కరించడంలో ప్రభుత్వం భూస్వాముల వత్తిడులకు తల ఒగ్గిందని లక్షలాది కౌల్దారుల ఆశలను భగ్నం గావించిందని అన్నారు.

డెహ్రాడూన్ (ఉత్తరప్రదేశ్) నుండి శ్రీ టి. పురుషోత్తమరావు విమర్శిస్తూ ఈ బిల్లు మూలంగా ఎంతమంది కౌలుదారులకు లాభం ఒనగూరేది సరియైన సంఖ్య లేదే మంత్రిగారి అంచనాలతో ఏకీభవించడం సాధ్యపడదన్నారు.

మార్క్సిస్టు సభ్యులు శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ప్రాంతంలో వ్యవసాయం పేరుతో భూస్వాములు పెద్ద ఎత్తున పేద కౌల్దారులను భూముల నుండి వెడలగొట్టడాన్ని నిరోధించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పొలారెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం కమిటీ నిర్ణయం ప్రకారం సక్రమమైన భూమి మార్పిడులను కూడా నిరోధించే 47 వ ఎజెండాన్ని సవరించాలని కోరారు.

ప్రముఖులు పి. పిచ్చయ్య తదితరులు కూడా ప్రసంగించారు.

2.6 వ పేజీలో

బి. ఎ., బి. యస్. సి., బి కాం. [రివైజ్డ్] మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలు

పార్లమెంటు సభ్యులకు ఉచిత టెలివిజన్లు ?

న్యూఢిల్లీ, జూలై 3

పార్లమెంటు సభ్యులకు ఉచితంగా టెలివిజన్లను పరామర్శించే ఒక పథకానికి భారత ప్రభుత్వం తన ఆమోదాన్ని తెలిపినట్లు తెలుస్తున్నది.

మనదేశంలో టెలివిజన్ల తయారీకి చాలా కాలం పడుతుంది కాబట్టి దిగుమతి గావించిన టెలివిజన్లను ప్రతి పార్లమెంటు సభ్యుని నివాస గృహంవద్ద ఏర్పాటు చేస్తారు

అందు కనవసరమైన ఆర్థిక మంజూర్లను గావించబడినప్పటికీ విదేశీ మారకం విషయంలో ప్రస్తుతం కొన్ని చిక్కులున్న దృష్ట్యా ఈ పథకం అమలుకు కొంత ఆలస్యం జరగవచ్చునని తెలుస్తున్నది.

బీహార్ కాంగ్రెస్ మాజీ మంత్రులపై 186 అభియోగాలు

అవినీతి పదవీ దుర్వినియోగాలపై

పాట్నా, జూలై 3

బీహారులో కాంగ్రెస్ వారి సంవర్భంలో కాంగ్రెస్ మంత్రులు అవినీతి, పదవీ దుర్వినియోగాలలో 186 సందర్భాలను పేర్కొంటూ బీహార్ ప్రభుత్వం నిన్న విచారణ సమర్పించింది.

ఈ అభియోగాలు నలుగురు మాజీ కాంగ్రెస్ మంత్రులపైనా, ఇద్దరు మాజీ స్టేట్ మంత్రులపైనా చేయబడ్డాయి.

ఈ విషయంపై దర్యాప్తుకై బక్షనందు ఉన్నప్రభుత్వం అయ్యర్ కమిషన్‌ను నియమించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ అభియోగాలలో 69 మాజీ ముఖ్యమంత్రి కృష్ణవల్లభ్ సహాయ్‌పైనా, 62 విద్యుత్ మాజీ మంత్రి మహేష్ ప్రసాద్ సిన్హాపైనా; 20 మాజీ విద్యా వ్యవసాయమంత్రి సత్యనారాయణసిన్హాపైనా, 45 పి. డబ్ల్యు. డి మాజీ మంత్రి రామలక్ష్మణసింగ్ యాదవ్‌పైనా, 11 మాజీ హైకోర్టు మంత్రి అంబికా శరణ్ సింగ్, 9 మాజీ రవాణామంత్రి రఘువేంద్ర నారాయణ్‌సింగ్‌పైనా దాఖలు చేయబడ్డాయి.

రాష్ట్రం నుండి పొగాకు ఎగుమతి

మంత్రి వివరణ

హైదరాబాద్, జూలై 3

ఆంధ్రదేశంలో పూర్తిగా ఎగుమతుల కోసం పండిస్తున్న సిగరెట్ ఫ్యాక్టరీ ఏదీ లేదు అని మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు

అయితే హైదరాబాద్‌లోని దార్శినాథ్ సిగరెట్ ఫ్యాక్టరీ మాత్రం ఎక్కువ ఆదాయపు పన్ను ఆదాయాలను కొన్ని దేశాలకు సిగరెట్లను ఎగుమతి చేస్తోన్నదని.

పొగాకు ఎగుమతి

భారతదేశం నుండి ఎగుమతి అయ్యే పరిమాణం పూర్తిగా 80.85 శాతం ఆంధ్రప్రదేశ్ నుండే మొత్తం పొగాకు ఎగుమతిలో కూడా ఆంధ్రప్రదేశ్ దాదాపు 80 శాతం.

బీడీల ఎగుమతులు

విదేశాలకు ఎగుమతి అయ్యే బీడీలలో 80 నుండి 85 శాతం దాకా ఆంధ్రదాగం ఉన్నదని మంత్రి నారాయణరెడ్డి చెప్పారు.

మలేషియా, సింగపూర్, సింగపూర్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ రాష్ట్రాలకు బీడీలు ఎగుమతి అవుతున్నాయి.

భారత సిగరెట్లకు జెనీవా స్థానానికి దక్షిణ దిక్కులలో ఎక్కువ ప్రచారణ ఉన్నదనీ, కొన్ని బ్రాండులు సిగరెట్లకు మధ్యప్రాచ్య దేశాలలో గిరాకీ ఉన్నదనీ అయన అన్నారు.

పరితవుపు ఎగుమతి

1963 ఎగుమతుల కంట్రోల్ చట్టం పరితవుపుకూడా వర్తింపజేయబడింది అని అయన చెప్పారు.

కాకినాడ రేవు అభివృద్ధి

కాకినాడ రేవును అభివృద్ధి పరచే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ సి. పి. కె. రావు (ఇండి) ప్రశ్నకు సమాధానమిస్తూ కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె. వి.

(మిగతా 2 వ పేజీలో)

'నూరుపుష్పాలు వికసించుగాక'



తనపార్టీ వ్యవహారాలలో చైనా జోక్యం చేసుకుంటున్నదని శ్రీ సుందరయ్య విమర్శ

(శంకర్స్ వీక్లీ సౌజన్యంతో)

ఒరిస్సా ప్రభుత్వం చే

రు 51.24 కోట్లు దుర్వినియోగం

ఆడిట్ అభ్యంతరాలు కూడా లక్ష్యపెట్టని స్థితి

భువనేశ్వర్, జూలై 3

1963 డిసెంబరు 31 వ తేదీనాటికి రు 51.24 కోట్ల ప్రభుత్వ దుర్వ్యయానికి సంబంధించిన 1,24,326 ఆడిట్ అభ్యంతరాలు అపరిష్కృతంగా వున్నట్లు ఒరిస్సా రాష్ట్ర శాసనసభకు అందచేసిన ఆడిట్ నివేదిక పేర్కొంటున్నది.

ఇందులో రు. 23.97 కోట్ల మేరకు సంబంధించిన 1 05 664 అభ్యంతరాలు రెండేండ్లు నాటివి.

1963 సంవత్సరం ఆడిట్ నివేదిక నిన్న ఒరిస్సా శాసనసభ ముందుకు వచ్చింది 1966 67 సంవత్సరం ఆదాయం (106 కోట్లు) 1965.66 ఆదాయం (80 కోట్లు) కంటే 33 శాతం అధికం. ఈ వర్ధనం మన్నప్పటికీ ఇటీవల నమోదైన రాష్ట్ర శాసనసభలో జనాంగ్రెస్ స్వతంత్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం తెచ్చింది.

"వేరుశనగ కాఫీ"

కొచ్చిన్, జూలై 3

వేరుశెనగగింజలను బాగా వేయించి మెత్తని పొడిగా చేసి, అందులో పాలు, పంచదార కాని, బెల్లంగాని కలుపుకొని కాఫీగా తయారుచేసుకోవచ్చు అని నిపుణుడు శ్రీ పి. వి. రావు చెప్పారు.

ఈ వేరుశెనగలో సుంచిలం కలిగిన్నే మాంసకృత్తులు తయారా దొన్నవనీ. అంతేకాకుండా దాగాడానికి చాలా రుచిగా కూడా ఉండుదనీ ఆయన తెలియచేశారు.

మాస్కో, జూలై 3

ప్రస్తుతం సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్న పాకిస్తాన్ సైనిక సమాచారశాఖ సభ్యులు నిన్న మాస్కో సమీపంలోని ఒక విమాన స్థావరంలో సోవియట్ పోరాట విమానాలూ, హెలికాప్టర్లను చూశారు.

ఈ సమాచారశాఖకు పాక్ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ యహ్యాఖాన్ నాయకత్వం వహిస్తున్నారు.

కొత్తపేటలో మార్క్సిస్టు పార్టీకి రాజీనామా

కొత్తపేట, జూలై 3

తూర్పుగోదావరి జిల్లా కొత్తపేటలోని మార్క్సిస్టుపార్టీ సభ్యుడు కొప్పెర్లపాటి నారాయణమూర్తి పార్టీకి రాజీనామాయిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీలో సభ్యత్వం కోరుతూ, కొత్తపేట కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వీరమంట గంగాధరరావుకు లేఖ వ్రాశారు. ఆ లేఖ యిలా వుంది:

"నేను 1953 సం॥ నుండి కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా యున్నాను. పార్టీ విడిపోయినపుడు నేను మార్క్సిస్టుపార్టీలో చేరాను. గత నాలుగు సంవత్సరముల అనుభవంవల్ల చారిత్రకమూలకంగా పార్టీ ఎంత దెబ్బతిన్నదో గుర్తించాను. స్థానికమార్క్సిస్టు నాయకులు విప్లవవచన డాంబికాలు పల్లించుచు కార్యక్షేత్రంగా పెట్టుకున్నారు. ప్రజాసమస్యలేమి పట్టించుకొనులేదు. కావున నన్నడు మార్క్సిస్టు పార్టీకి రాజీనామా యిచ్చి మాతృసంస్థలో చేరుటకు నిర్ణయించుకొన్నాను. కావున మీరు నాకు పార్టీసభ్యత్వం యివ్వవలసిందిగా కోరుచున్నాను."

కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి

ఆగస్టు మొదటి వారంలో

న్యూఢిల్లీ, జూలై 3

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి సమావేశం ఆగస్టు మొదటి వారంలో జరుగుతుందని పేర్కొన్నారు ప్రకటించారు. అయితే సమావేశం తేదీలను కచ్చితంగా నిర్ణయించలేదు.

అక్రమ లాటరీలపై అదుపుకు బిల్లు

మంత్రి నరసింహారావుచే ప్రతిపాదన

హైదరాబాదు జూలై 3

రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగుతున్న లాటరీలు, రాఫిల్‌పై కంట్రోలు విధించి క్రమబద్ధం గావించే బిల్లును నేటి శాసనసభలో ఆరోగ్యం, పౌరసంబంధాలమంత్రి శ్రీ నరసింహారావు ప్రవేశపెట్టారు

రాష్ట్రంలో కాంట్రోలు లేని లాటరీ రాఫిల్ టిక్కట్లను పత్రం విధిగా అమ్మడం సాగుతున్నదని. ఆ విధంగా ప్రజలను మోసగించబడుతున్నారనీ తెలుస్తున్నది.

అయితే ఆలాటి లాటరీలు నిర్వహించటానికి అదుపు చేసేందుకుగాని నకలంగా నిర్వహించటం చేయటానికిగాని చట్టబద్ధతకోసమే ప్రస్తుతం ఉన్న భారత శిక్షాస్మృతి 294 భారం దానంమీదనే ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతున్నది

హెచ్చార్‌లోని బ్యాక్స్ తమ పరిధిలో గుండెజబ్బుకి రోగి క్యాటిలోన్ ఎక్కిస్తే పంతృప్తి కలిగి ఉంటుంది.

రిక్షా డ్రైవర్ల సమ్మె విరమణ

కాళహస్తిలో

కాళహస్తి, జూలై 3

యజమానులకు రిక్షా డ్రైవర్లకు మధ్యన రాజీపరిచారు కాళహస్తిపట్టణంలో జరుగుతున్న రిక్షాకార్మికుల సమ్మెకు విరమించారు ఎగుడ రాబడ రిక్షాకు రు.1.75 పైచొప్పున యిచ్చుటకు డ్రైవర్లు అంగీకరించారు.

సమ్మెను కొనసాగించిన వారిని హెచ్చరించి అమ్మవారం చేశారు.

11 వ దఫా సమావేశం ప్రారంభం

పారిస్, జూలై 3

వియత్నాం ప్రాథమిక స్థాయి శాంతిచర్చలకై ఉత్తర వియత్నాం, అమెరికా ప్రతినిధులు నేడు 11 వ దఫా సమావేశమయ్యారు.

జాన్సన్‌తో సంప్రదించిన అనంతరం రాయబారి అవెరిల్ హారిమాన్ తర్కలో పాల్గొనటానికి వచ్చారు.

అమెరికా పై లక్ష్య విడుదలకు హనోయ్ నిర్ణయం

హనోయి నిర్వహించబడిన ముగ్గురు అమెరికా పైలట్లను విడుదల చేయటానికి హనోయ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని హనోయ్ రేడియో ప్రకటించింది.

హనోయ్ నిర్ణయానికి పారిస్ హర్షం

ముగ్గురి విడుదలకు నిర్ణయించడం పట్టడం చేయాలన్న హనోయ్ నిర్ణయం మూలంగా వియత్నాం శాంతి చర్చలలో ఎంతో అభివృద్ధి సాధించబడే అవకాశాలున్నవని తాను ఆశిస్తున్నట్లు తమ హర్షాన్ని తెలియజేస్తూ హారిమాన్ నేడు అన్నారు.

ద్రాక్షతోటల కార్మికుల కనీస వేతనాలు

తక్షణం ప్రకటించాలని ప్రదేశ్ సంఘ అధ్యక్షుడు, కార్యదర్శుల డిమాండ్

హైదరాబాద్, జూలై 3

ద్రాక్షతోటలలో పనిచేసే కార్మికులకు రోజుకు రు.4-50 అవరేటర్లకు మెస్త్రీలకు నెలకు రు 125/- లారీడ్రైవర్లకు రు.150/ వేతనాలు ప్రకటించాలనీ, లేకపోతే కార్మికులు ఆందోళనకు, సమ్మెలకు పూనుకోక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని ప్రదేశ్ ద్రాక్షతోటల వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. బాలిరెడ్డి, అర్జునరావు శ్రీ జి. నరసింహారెడ్డి నేడొక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఇంకా యిలా తెలియజేశారు:

ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను ప్రకటిస్తూ, ద్రాక్షతోటలలో పనిచేసే వ్యవసాయ కార్మికులను పూర్తిగా విస్మరించడానికి బాధ వ్యక్తంచేశారు.

యథార్థానికి సలహాకమిటీ ద్రాక్షతోటల కార్మికుల కనీసవేతనం రోజుకి రు 3/- అవుతుందని సిఫార్సు చేసింది. కాని ప్రభుత్వం ఆ అంశాన్నిబాగా పరిశీలనలోకి తీసుకోవాలనిపించనేలేదు.

ద్రాక్షతోటలలో పనిచేస్తున్న కార్మికులందరూ స్త్రీపురుషులతో కూడి ఉనుకేస్తున్నారు. హైదరాబాద్ జిల్లాలో స్త్రీపురుషులకు రు. 3/- మాత్రమే యివ్వాలనీ, హైదరాబాద్ జిల్లాకలెక్టర్ చెప్పారు.

కోతకోయడం, ఆకులరెల్చడం, పండుగా తగిలించడం, దున్నడం వగైరా పనులు స్త్రీపురుషులతో సమానం. కాని వారికి కూడా

(మిగతా 2 వ పేజీ)

బోనస్ కై ఆందోళన

హైదరాబాదు స్టేట్ బ్యాంకు ఉద్యోగులచే

హైదరాబాద్, జూలై 3

న్యాయబద్ధంగా తమకు యివ్వవలసిన బోనసు వెంటనే యివ్వవలసిందిగా డిమాండ్ చేస్తూ హైదరాబాదు స్టేట్ బ్యాంకు ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు.

జూన్ 10 మండే ప్రతివారం బ్యాంకు ఉద్యోగులు పదర్శనలు జరుపుతున్నారు జూన్ 24 నుండి ఓవర్ టైం పని పూర్తిగా నిలిపివేశారు

ఈ ఆందోళన పరిణామం ప్రజలకు ఏదైనా అసౌకర్యం కలిగితే, అందుకు మేనేజ్‌మెంటు అనుసరిస్తున్న అసహకార ధోరణి కారణమనీ, బ్యాంకు ఉద్యోగుల ఆందోళనను ప్రజలందరూ బలపరచాలనీ పత్రికా స్టేట్‌మెంటు.

హైదరాబాదు స్టేట్ బ్యాంకు, భారత స్టేట్ బ్యాంక్ ఆఫ్ యిండియా ద్వంద్వ పరిపాలనలో అంతర్భాగమైపున్న నిరర్థక ధోరణి కింద దాదాపుకు గురి చేయబడుతున్న బ్యాంకు ఉద్యోగుల మరో పత్యాన్నాయం లేనందువల్ల ఆందోళనకు పూనుకోవలసి వచ్చింది

హైదరాబాదు స్టేట్ బ్యాంకు విపరీతంగా నష్టాలు ఆర్జిస్తోంది ప్రతి సంవత్సరం అభివృద్ధి చెందుతోంది. డివిడెండ్లు, అధ్యాన్నపు

(మిగతా 2 వ పేజీలో)

ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులదుస్థితి

విద్యాచట్టం అమలులో లోపాలు : పలువురు శాసన సభ్యుల విమర్శ

హైదరాబాదు, జూలై 3

ప్రైవేటు యాజమాన్యంలో నడుస్తున్న పాఠశాలలలో ఉపాధ్యాయుల దుస్థితిని గూర్చి నేటి శాసనసభలో పలువురు సభ్యులు తెలియపరిచారు.

1956 విద్యాసంస్థల చట్టంను తెలంగాణా ప్రాంతానికికూడా విస్తరించేటేసిలిచ్చి పరమ పతనం సందర్భంగా తర్కలో పాల్గొంటూ సభ్యులు పై విధంగా విమర్శించారు ఈబిల్లు ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో అమలులో ఉన్నది.

ఈ బిలును పరిశీలన నిమిత్తం ప్రాంతీయ కమిటీకి నివేదించడం జరిగింది.

తర్కలో పాల్గొంటూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: పెక్కు ప్రైవేటు పాఠశాలలలో ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు అందడం లేదని తెలిపారు. గత 12 సంవత్సరాలుగా అంధరలో ఒక్క పాఠశాలనికూడా ప్రమత్వం స్వాధీనం చేసుకోలేదనీ ఈ చట్టాన్ని తెలంగాణాకు కూడా విస్తరించేయడం ప్రయోజనమేమి లేదనీ ఆయన విమర్శించారు.

లోపభూయిష్టమైన యాజమాన్యంలో నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలకు 90 శాతానికి పైగా అధికారులు తమ పిల్లలను పంపుతున్నారని ఈ చట్టాన్ని అమలు జరపడంలో విద్యాశాఖ తన బాధ్యతను గుర్తించడం మృగ్యమైందనీ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ శివయ్య విమర్శించారు.

మార్క్సిస్టు సభ్యులు శ్రీ సత్యనారాయణ రాజు బిల్లును బలపరుస్తూ ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయులకు ప్రొమోషన్ అవకాశాలులేవని అన్నారు.

ప్రవేటు పాఠశాలల ఉపాధ్యాయుల

(మిగతా 2 వ పేజీలో)

తప్పక చూడండి

జనరంజని ఫిలింస్ వారి

చల్లని నీడ

దర్శకత్వం: తాతినేని రామారావు

సంగీతం: టి. చలపతిరావు

రాయల రిలీజ్

తప్పక చూడండి!

ప్రేమనుబలాలనుసమయమితోసంబంధమేమిటో నిరూపించిన మధుర స్వప్నములు ఇప్పటికీ తెప్పురోవడంలోనే పుంగిరసంబంధం సర్వాలాబళ్ళ కోకర్షణమధురాలకి తెలిపినందుకోసమే ఎంచి మాధుర్యంగుండుబుంధోజయంతి, జనరంజనిసమర్పించిన నక్షత్రపు ఉదాహరణలు, సుబ్బనీలుబుబ్బతో పాయిదరంగంపల్లి జీవితంచిత్రరోమాంచంతో చూడండి!

యస్. రంగారావు సమర్పణలో శ్రీదేవి కంబైన్స్

చుట్టరికాలు

దర్శకత్వం: వేంకటేశ్వరరావు, నిర్మాత: తోటసుబ్బారావు

జాతీయ ఎగుమతుల అభివృద్ధి 3.6 శాతం

—అధికార అంచనాలు వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 3

భారతదేశ ఎగుమతులు 1967-68 సంవత్సరంలో అంతకు ముందు సంవత్సరంకంటే 3.6 శాతం ఎక్కువ. కాని 1965-66 సంవత్సరంతో పోలిస్తే 5.6 శాతం తక్కువ అని సవరించిన అధికార అంచనాల ద్వారా తెలుస్తోంది

1967-68 ఆర్థిక సంవత్సరం ఆఖరినాడు 1968 మార్చిలో నమోదైనదే ఎగుమతుల అంకెలు ప్రత్యేకించి తేయాకు పతి పడిపోయినట్లు తెలియజేస్తున్నాయి. 1967 మార్చిలో తేయాకు ఎగుమతి రు. 114.67 కోట్లు కాగా 1968లో రు. 122.8 కోట్లు.

1967-68 లో మొత్తం ఎగుమతులు రు. 119.86 కోట్లు.

1967 మార్చినెలకంటె 1968 మార్చిలో జరిగిన ఎగుమతులు రు. 15.81 కోట్లు పడిపోయినట్లు. ఇందులో తేయాకు రు. 7.8 కోట్లు, జూట్ వస్తువులు రు. 4.2 కోట్లు, చర్మపు ఉత్పత్తులు (తోలుబొమ్మలు) రు. 4.45 కోట్లు పడిపోయినట్లు ఎగుమతులపై అధికార సమీక్ష తెలియజేస్తుంది.

లండన్ మార్కెట్టులో ఎక్కువ తేయాకు విల్వబడు వుండిపోవడం, జూట్ వస్తువులపై పాకిస్తాన్‌తోను, అనేకదేశాలు చర్మపు వస్తువులలో పాకిస్తాన్, చైనా పోటీ కారణంగా ఎగుమతులు పడిపోయాయి తెలియజేస్తున్నారు.

అలాగే ముడి ఇనుము, ఇనుము, ఉక్కు, వస్త్రాలు తోళ్ళు, చేనేతవస్త్రాలు, ముడి జూట్, కాఫీ, మసాలా దినుసులు, చేపల ఎగుమతులు కూడా పడిపోయాయి. కాని చక్కెర, చేపనూనె, పొగాకు, దుస్తులు నూనెలు, తెలంగాణి, ముడి పొగాకు మిల్లులలో ఉత్పత్తి అయిన నూనెలు పట్టు, ఇంజనీరింగ్ సరుకులు, ఇనుము, ఉక్కు, రసాయనాల ఎగుమతులలో 1967 మార్చినెలకంటే, 1968 మార్చినెలలో అధికాయాయి ఎక్కువగా వున్నాయి.

రాజభరణాల రద్దుపై త్వరలో కేంద్రనిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 3

చాలాకాలంగా అపరిష్కారంగా వున్న రాజభరణాల రద్దు విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం త్వరలో వెలువడగలదని ఉప్పునీటి వర్గాలద్వారా నేడిక్కడ తెలిసింది.

రాజభరణాల రద్దు విషయమై హోంశాఖ తన ప్రతిపాదనలను యోజనాసంఘం పూర్తి చేసింది. కొంచెం రోజుల్లో అవి మంత్రిమండలి ముందుకు రానున్నాయి. ఆ తర్వాత పార్లమెంటు ముందుకు ఇందుకు సంబంధించిన బిల్లు వస్తుంది.

రాజ్యాంగంలోని 363 వ అధికరణ క్రింద కేంద్ర ప్రభుత్వం కేవలం ఒక ఉత్తర్వు ద్వారా రాజభరణాలను మాజీరాజులకిస్తున్న ప్రత్యేక సౌకర్యాలను రద్దు చేయవచ్చునని న్యాయశాఖ అంటున్నా హోంశాఖ మాత్రం ఇందుకు ప్రత్యేకంగా ఒక బిల్లు తేవాలని రాజ్యాంగంలోని కొన్ని క్లాజులను మార్చాలని భావిస్తున్నది.

రాజ్యాంగ సవరణకు కావలిసిన మెజారిటీ ఓట్లు పార్లమెంటులో కాంగ్రెస్‌కు లేకపోయినా కొన్ని ఎతిపక్ష పార్టీలు అటువంటి సవరణను ఆమోదించటం తథ్యం

శాసనసభ ప్రశ్నోత్తరాలు

(1 వ పేజీతరువాయి)

సీరసింహారావు నేడు శాసన సభలో చెప్పారు.

ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందని పోర్ట్‌ట్రస్టు కమిషనర్ వివరణను పరిశీలనను పరిశీలిస్తున్నారని ఆయన చెప్పారు.

నాగార్జున సంవర్ధన ప్రణాళికలో రాష్ట్ర ప్రభుత్వం 56 లక్షల 60 వేల రూపాయలను కాకినాడ రేవు అభివృద్ధి నిమిత్తం మంజూరు చేసిందని చెప్పారు

మంత్రులకు విమానం

మంత్రుల వినియోగార్థం ఒక విమానాన్ని కొనాలన్న ప్రతిపాదన ఏదీలేదని శ్రీగున్నమ్మ ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

బకింగ్‌హామ్ కాలువ బాగు చేత

శ్రీ వేమన్న ప్రశ్నకు సమాధానంగా మంత్రి బకింగ్‌హామ్ కాలువకు మేట వేయటం మూలంగా మద్రాసుకు బోటు రవాణా విషయంలో అవరోధం కల్గిస్తున్న సంగతి వాస్తవమేనని అంగీకరించారు

త్రైపక్ష సహకారంతో కొచ్చిన్‌పోర్టు మేటను తీసివేసే పని సాధ్యమైనదని మిగతాపోర్టు బాగుచేత పనికూడా ఈ సంవత్సరం నెప్పెంబరుకి పూర్తవుతుందని చెప్పారు.

ఈ మిగతా పనికి 4 లక్షల 79 వేల రూపాయలు ఖర్చౌతుందని అందరూ వేయబడిందని అందుకు సంబంధించిన కాంట్రాక్టులు అని నిర్ధారణ ఉన్నాయన్నారు.

ఖైదీలలో 109 మంది అమెరికన్‌ల వధ

హనోయ్, జూలై 3

దక్షిణ వియత్నాంలోని ఖేసాన్‌లో జూన్ 29-30 తేదీలలో జరిగిన పోరాటంలో వియత్‌కాంగ్ దళాలు 109 మంది అమెరికన్ సైనికులను చంపివేశాయి. సైనికులలో నిండిన ఒక హెలికాప్టర్‌ను కూల్చివేశాయి.

ఈ సమాచారాన్ని జాతీయవిముక్తి సంఘపు వార్తాసంస్థ నేడు ప్రకటించింది

ఈ దళిలో అమెరికన్ ఖేసాన్ స్థావరాన్ని వదిలివేయవలసిన విషయం పాఠకులెరిగినదే.

ద్రాక్ష కార్మికుల వేతనాలు

(1 వ పేజీ తరువాయి)

యిస్తారు రోజుకూలి రు. 3/- లేయిస్తున్నారు.

సంపు పెట్టు, ట్రాక్టర్లు నడిపేవారికి రు. 90/- చొ. యిస్తున్నారు. లారీలైతే 9 వర్షాలకు నెలకు రు 100 చొ ఇస్తున్నారు. ఇవే పనులుచేసే ఇతర వేతనాలతో పోల్చినప్పుడు ఇవి చాలా తక్కువ. ఈ వర్గాల వేతనాల విషయంలో ప్రభుత్వం ఎట్టి పరిశీలన జరపనేలేదు.

ద్రాక్షతోటలు చాలా లాభదాయకమైన వ్యాపారం. హైదరాబాదు సమీపం చుట్టూ సుమారు 13 మైళ్ళ దూరంవరకు ద్రాక్ష తోటలను త్వరితగతిన పెంచివేస్తున్నారు ద్రాక్ష తోటలలో సుమారు 40 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. లక్షలాది రూపాయల పెట్టుబడి చేసి ద్రాక్షపండ్ల ఎగుమతి చేసి బాగుపడుతున్నారు

ద్రాక్ష పండటానికి కావలిసిన వాతావరణం, యితర వ్యవసాయక పరిస్థితులను లభించిన ఎన్నో వేలాదాయి. ద్రాక్షతోటలలో పనిచేసే కార్మికుల సంఖ్య రవాణా పరిశ్రమ బోర్డు వారి పరిశ్రమల దృష్ట్యా నెలవు ణ్యంగల పనులు చేసినందుకు రు. 4.50. అంగీకరిస్తే, మేస్త్రీలకు రు. 135/ లు. లారీ డ్రైవర్లకు రు 150/. లు ప్రభుత్వం ప్రకటించాలి.

సహకారసంఘాల ఎన్నికలకు అధికారిగా డిప్యూటీ రిజిస్ట్రార్

సవరణ బిల్లుకు యావత్తు ప్రతిపక్షాల వ్యతిరేకత

హైదరాబాద్, జూలై 3

1963 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల సవరణ బిల్లును నేడు ఆంధ్ర శాసనసభ ప్రాంతీయ కమిటీకు నివేదించింది.

అయితే విధులనిరత సూచనగా 1967 డిసెంబరులో రెండుసంతకాల నిర్మాణానికి మాత్రమే నిర్ణయించబడిందని మంత్రి చెప్పారు.

నవాబ్‌పేట్, దేవరకొండ, పరిగి, వికారాబాద్ వద్ద వంతెనల నిర్మాణం నిర్ణయించబడినదీ, అయితే దేవరకొండ వద్ద ప్రస్తుతం ఉన్న వంతెనకు సమాంతరంగా మరొక వంతెనయొక్క అవసరత సూచనగా ఆ విషయం పై సవివరమైన అధ్యయనం రిపోర్టును సంప్రదించిందిగా చీఫ్ ఇంజనీరుకు ఉత్తర్వులు జారీచేయటం జరిగిందని చెప్పారు.

లక్కిడీపూర్ వంతెనను వెడల్పు చేసే నిమిత్తం 4,35,943 రూపాయలు ప్రభుత్వం చే మంజూరు చేయబడ్డాయనీ రైల్వేశాఖ ఆదిని ప్రారంభించిందనీ మంత్రి చెప్పారు.

ప్రైవేటు పాఠశాలల బిల్లు

(1 వ పేజీ తరువాయి)

సరాసరి వేతనాల చెల్లింపు విధానాన్ని ప్రవేశపెట్టాలనికాంగ్రెసు సభ్యులు శ్రీ వెంకటరెడ్డి సూచించారు.

శ్రీ వర్కల వేదయ్య మాట్లాడుతూ తీవ్రమైన ఆందోళనకు మంచిదేగాని అసంబద్ధమనీ ఫలప్రదమైనదని పేర్కొన్నారు.

విద్యావ్యవస్థలో అమోఘమయిన పాత్రకలిగి ఉన్నదనీ, ఆ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఎక్కువ జీతాలు పొందుతున్నార

నిరాయుధీకరణపై మాస్కో ప్రతిపాదనలు

ఇండియా హర్షం

న్యూఢిల్లీ, జూలై 3: నిరాయుధీకరణ సాధనకు సోవియట్ ప్రధాని శ్రీ కాసీగిన్ చేసిన కొత్త ప్రతిపాదనలు "అతి ముఖ్యమైనవి" అని ఇండియా వ్యాఖ్యానించింది.

నిరాయుధీకరణపై సోవియట్ ప్రధాని ప్రకటించిన నవనూత్న ప్రతిపాదనలపై వ్యాఖ్యానించవలసినదని కోరగా విదేశాంగ శాఖ ప్రతినిధి "18 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశంలో అర్థవంతమైన చర్చలుకొనసాగగలవనే భారత ప్రభుత్వం ఆశిస్తున్న"దని అన్నారు.

జెనీవాలో నిరాయుధీకరణ సమస్యపై 18 రాజ్యాల సమావేశం జూలై 16 నుంచి పునః ప్రారంభమవుతుంది. అణ్యస్త్రాలను నిషేధించాలని, ఉన్న అణ్యస్త్రాల నిల్వలను తాగ్గించాలనీ, కొత్త అస్త్రాల అభివృద్ధిని పరిమితం చెయ్యాలనీ సోవియట్ యూనియన్ ప్రతిపాదించింది. సోవియట్ ప్రతిపాదనలు ఒక మెమోరాండం రూపంలో అన్ని ప్రభుత్వాలకుపంపబడ్డాయి. శ్రీ కాసీగిన్ మొన్న అణ్యస్త్రవ్యాప్తి నిరోధ ఒడంబడికపై సంతకాల సందర్భంగా వివరించారు.

పరాకా బరాజ్ వ్యవహారం

నిర్మాణం పూర్తియిన తర్వాతనే చర్య: పాక్ సంకల్పం

న్యూఢిల్లీ, జూలై 3: ఫరాకాబరాజ్ నిర్మాణం పూర్తయిన తరవాత ఏర్పడే పరిస్థితిని బట్టి తగుచర్య తీసుకోవాలని పాకిస్థాన్ యోచిస్తున్నదని పాకిస్థాన్ వాణిజ్యమంత్రి నవాబ్ ఆజాద్ అబ్దుల్ గఫూర్‌ఖాన్ జాతీయ అసెంబ్లీలో చెప్పినట్లు పాకిస్థాన్ రేడియో ప్రకటించింది.

ఈ బరాజ్ నిర్మాణంవల్ల దేశ ఆర్థిక పరిస్థితిలో వచ్చే పరిణామం దృష్ట్యా ప్రభుత్వం ఈ విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నదని పాక్‌మంత్రి చెప్పినట్లు పాకిస్థాన్ రేడియో పేర్కొన్నది.

బొగ్గు గనిలో పైకప్పు కూలి ముగ్గురి మృతి

ధన్‌బాద్, జూలై 3: ఇక్కడకు సమీపంలో గవోడిష్ బొగ్గుగనిలో పైకప్పు కూలి క్రింద గ్యారీలో పనిచేస్తున్న 5 మంది పనివారు ఆ శిథిలాలలో చిక్కుకోగా వారిలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు.

గ్రహబలం

5-7-68 శుక్రవారం

పునర్వసు కార్తె ప్రవేశం. గాడ్పులు అధికం వర్షం తక్కువ.

ఉదయం: పదిగంటలకు, సింహలగ్నమందు సత్కార్యయత్నములకును అన్ప ప్రశేనాది శుభకార్యములకును పంచిది. సాయంత్ర: గొప్పవారిని సందర్శించుటకు సహాయ పరిక్షించుటకు ప్రయాణాలకు పంచిది.

మేషం: నీది సంకల్పించినా ఎచటకు వెళ్లినా సులభంగా కార్యసిద్ధిని పొందకలుగుతారు. వృత్తి వ్యాపారములాభక ధనలాభము, గౌరవము సమకూరుతవి.

వృషభం: శ్రమకు ఖర్చుకు తగ్గ ప్రయోజనం పొందకలుగుతారు. జయము గౌరవము పురోభివృద్ధి కి తోడ్పడు అవకాశం లభిస్తవి. పండితులతో పరిచయం. శాస్త్ర విషయ. ప్రసంగం.

మిథునం: బుద్ధిబలంతో వృత్తి వ్యాపారాలలో కొంత ప్రయోజనం, సాధించుకొనకలుగుతారు. స్వైక్యులేషన్ కొంతవరకు లాభదాయకమే అవుతుంది. అత్యాశకు పోరాదు. విలాసాలకు కులాసాలకు పాడ్దులు అవసరం.

కర్కాటకం: మీ ఆలోచనలు మీ ప్రయత్నములు ఏవీ కలసిరావు. కాని, దైవికంగా మరొక రూపంలో మీ సంకల్పం సిద్ధిస్తుంది. వ్యవహారానుకూలం. శత్రుజయం ప్రయత్న ధనలాభం మొదలగు శుభములు జరుగుతవి.

సింహం: తలచిన పనులు ప్రయాణాలు సుముఖంగా కలసివస్తవి. కార్యసిద్ధిని మిత్ర సహాయమును ధన గౌరవాలను పొందకలుగుతారు.

కన్య: ఆకస్మికంగా జరిగే పరిణామాలు, మంచికీ, చెడ్డకీ, కూడా దారితీయవచ్చు. ఆవేశాలకు లోనుకావద్దు. ప్రయాణాలలో సాహసంతో కూడిన అటలలో ప్రమాదాలు సంభవించగల సూచనలున్నవి.

తుల: ఆటంకాలు తొలగి మీ ఆలోచనకు తగిన అవకాశం అవసరమైన సాయం కార్యసిద్ధిని పొందకలుగుతారు. వృత్తిలో అనుకూలత లభిస్తుంది. గుణమెరుగని స్నేహాలకు దిగకండి.

వృశ్చికం: ఎదురుచూడని ఆటంకం పనులు జరుగుటలో నిదానం వినుగుదల శ్రమతోస్తవి. ఆరోగ్యం కూడా లోపించగల సూచనలున్నవి. కష్ట నష్టాలు ఏవీ ఉండవు.

ధనుస్సు: ప్రయత్నాలు ప్రయాణాలు లాభదాయకమవుతవి. వృత్తి వ్యాపారాలలో అనుకూలతఆదాయము గౌరవము లభిస్తవి.

మకరం: ఆలోచనలు అనుమానాలు మాని ధైర్యంగా మీ ప్రయత్నం కొనసాగించండి. కార్యానుకూలం. గౌరవం, గొప్పవారి సహాయం సమకూరుతవి.

కుంభం: కానివనులకు పూనుకొని శ్రమపడుటకన్న అందుబాటులోనున్నవి అవసరమైనవి చక్కబెట్టుకొని సంతృప్తి పడుటమంచిది. ఒకరిపిల్లమాటలకుండా మాచుకొనండి.

మీనం: అనుకూలమైన దినంకాదు. అన్ని విధాలా తగ్గి ఉండటం అవకాశం కోసం వేచి యుండటం మంచిది.

డిప్యూటీ రిజిస్ట్రార్‌ల ఆధ్వర్యాన సహకార సంస్థల ఎన్నికలు

అసెంబ్లీలో బిల్లును ప్రతిపాదిస్తూ మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 3: రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి నేడు శాసనసభలో రాష్ట్ర సహకార సంఘాల సవరణ బిల్లు, (1968)ను ప్రవేశపెట్టారు.

ఎన్నికలను నిర్వహించడానికి డిప్యూటీ రిజిస్ట్రార్‌లకు అధికారాలు ఇవ్వడమే దీని ప్రధాన లక్ష్యం అని మంత్రి అన్నారు.

ఈ విధమైన అధికారాలు డిప్యూటీ రిజిస్ట్రార్‌లకు ఇవ్వడం వలన పరిస్థితి మరింత క్షీణించగలదని శ్రీ రత్నసభాపతి (జనకాంగ్రెస్) అన్నారు. జిల్లా కలెక్టర్‌కు ఆ అధికారాలు ఇవ్వాలని ఆయన అన్నారు.

ఈ బిల్లు సహకారోద్యమానికి గొడ్డలి పెట్టు వంటిదని శ్రీ ఎన్. కామయ్య (కమ్యూనిస్టు) అన్నారు. ఈ బిల్లు వలన అవినీతి, అక్రమాలు ఎక్కువ అవుతాయని, అవినీతికి అవకాశం లేకుండా ఈ ఎన్నికలను జిల్లా కలెక్టర్లు నిర్వహించాలని శ్రీ వేమయ్య అన్నారు. ఎన్నికలు జరిగే తేదీకి ఒక రోజు ముందు ఓటర్ల జాబితాను ప్రచురించాలని లేకపోతే అక్రమాలు ఎక్కువ అవుతాయని శ్రీ జంగారెడ్డి (జనసంఘ్) అన్నారు.

ఎన్నికల కార్యక్రమాన్ని జాయింటు రిజిస్ట్రార్‌లకు గాని, కలెక్టర్‌లకు గాని అప్పగించాలని శ్రీ పి. సీతారామ్ (మార్క్సిస్టు) అన్నారు.

ఇంతవరకు అనేక సవరణలు వచ్చాయని ఒకదానివలన మరొకదాని ప్రయోజనం శూన్యం అవుతున్నదని శ్రీ కె. అంజనరెడ్డి (ఇండి) అన్నారు.

శ్రీ ఆర్. సత్యనారాయణ(మార్క్సిస్టు) బిల్లును వ్యతిరేకిస్తూ ఆనేక పనులలో మునిగి తేలే కలెక్టర్లకు అప్పగించరాదని అన్నారు.

ప్రస్తుతం జిల్లా రెవిన్యూ అధికారులు ఉండడంవలన కలెక్టర్లకు ఎక్కువ పనేమీ ఉండదు, అందువలన వారికి ఈ ఎన్నికల నిర్వహణను అప్పగించవచ్చని శ్రీ వానిలాల (ఇండి) అన్నారు.

శ్రీ కె. మునుస్వామి (డి. ఎఫ్.) బిల్లును బలపరిచారు. కలెక్టర్లకు అధికారాలు ఇవ్వాలని శ్రీ సి. వి. కె. రావు (ఇండి) అన్నారు.

శ్రీ వి. పాండెల్లి (డి. ఎఫ్.) బిల్లును వ్యతిరేకిస్తూ డిప్యూటీ రిజిస్ట్రార్‌లను చాలా తేలికగా లోబరచుకో వచ్చునని అన్నారు.

జిల్లా కలెక్టరుకు ఈ ఎన్నికల నిర్వహణ అప్పగించరాదని చర్చను ముగింపజేస్తూ శ్రీ విజయభాస్కరరెడ్డి అన్నారు.

1964 కు ముందు అధికారేతరులు ఎన్నికలను నిర్వహిస్తూండే వారు. అవినీతి జరుగకుండా తరువాత అధికారులకు ఆ పని అప్పగించారు. కలెక్టర్ నియామక అధికారిగా వుండవచ్చుగాని, ఎన్నికల అధికారిగా వుండకూడదు. ఈ ప్రయోజనానికి తగ్గట్టు చట్టాన్ని సవరించవచ్చు అని మంత్రి అన్నారు.

బిల్లును ప్రాంతీయ కమిటీకి నివేదించారు. సభ రేపు ఉదయం 8—30 కు వాయిదా పడింది.

అసెంబ్లీలో రెండుకొత్త బిల్లులు ప్రతిపాదన

హైదరాబాద్, జూలై 3: వీధర పుట్టేటట్లు అనవసరంగా వీటికీమాటికీ వ్యాజ్యాలు పుట్టించి కోర్టులకు వెళ్లే అలవాటును నిరోధించడానికై ఒక బిల్లును నిన్న రాష్ట్ర అసెంబ్లీలో న్యాయశాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రవేశపెట్టారు.

ఇటువంటి చట్టం ఇప్పటికే ఆంధ్ర ప్రాంతంలో అమలులో ఉన్నది. ఆంధ్రప్రాంతంలో దీని అమలును రద్దుచేసి, రాష్ట్రం అంతటికీ ఒకవిధమైన చట్టం అమలు పరచడానికై ఈ బిల్లు ఉద్దేశించ బడినది.

ప్రభుత్వ ఆవరణాలలో అక్రమ అక్రమణ దారులను ఖాళీ చేయించడానికై ఉద్దేశించిన బిల్లును కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఇట్టి అక్రమదారులను తొలగించడానికి, ఎస్టేట్ ఆఫీసర్ల విధులను నిర్వహించడానికి తహశీల్దార్లను నియమించడానికి కూడా అవకాశం కల్పిస్తున్నది.

రెండుబిల్లులు ప్రాంతీయ సంఘానికి నివేదన

హైదరాబాద్, జూలై 3: ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ(సవరణ) బిల్లు 1968, ఆంధ్రప్రదేశ్ టవున్‌ప్లానింగ్ (విస్తృతీకరణ, సవరణ)బిల్లు1968,—ఈ రెండు బిల్లులను పరిశీలన నిమిత్తం శాసనసభ, ప్రాంతీయ సంఘానికి నివేదించింది.

కొత్తగూడెంలాంటి గనుల ప్రాంతాల, లేదా పారిశ్రామిక కాలనీల పొరపరిపాలనకు సంబంధించినది మునిసిపాలిటీలనవరణబిల్లు, అటువంటి ప్రాంతాలపై అధికారంచేపట్టడానికి, అందుకు గాను అట్టి మునిసిపాలిటీ అధికారులతో కమిటీలను నియమించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. ఆంధ్రప్రదేశ్ జిల్లా పరిషత్తుల, పంచాయతీసమితుల చట్టం క్రింద ఇట్టి అవకాశాలనేకల్పిస్తున్న నిబంధనల కేమీరాః బిల్లు భంగకరం కాబోదని మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ వి.ఎన్. చెంచు రామానాయుడు తెలియ జేశారు.

ఇక ఆంధ్రప్రదేశ్ టవున్‌ప్లానింగ్(విస్తృతీకరణ, సవరణ) బిల్లు, పొరలుకు సరియైన పారిశుద్ధ్య పరిస్థితులు, తదితరసౌకర్యాలు కల్పించి పట్టణాల అభివృద్ధిని క్రమబద్ధం చేయడానికై ఉద్దేశించబడినది. రాష్ట్రం అంతటికీ వర్తించే చట్టణ, గ్రామీణప్లానింగ్ శాసనం విషయంలో ఒక సమగ్రమైనశాసనానికిగాను లాకమిషన్‌చేసిన సిఫార్సు ప్రాతిపదికగా ఈ బిల్లు రూపొందించబడినది.

అట్టి సమగ్రమైన శాసనాన్ని రూపొందించడానికిదీర్ఘకాలం పట్టుతుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లు ప్రవేశ పెట్టబడినదని మంత్రి చెప్పారు.

తిరుమలపై యాత్రికుల నిమిత్తం స్థలసేకరణపై హైకోర్టులో అపీలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 3: తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించే యాత్రికుల సౌకర్యార్థం భూమి స్వాధీనం చట్టం క్రింద జారీఅయిన ఉత్తర్వులను సవాల్‌చేస్తూ శ్రీ ఎమ్. ఎల్లయ్య, మరి 16 మంది దాఖలు చేసుకొన్న రిట్ అపీళ్ల పరిశీలనకు న్యాయమూర్తులు శ్రీ బాసిరెడ్డి, శ్రీ సాంబశివరావు గార్లతో కూడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి అంగీకరించింది. ఇంతకుముందు రిటిపిటిషన్లను కొట్టివేస్తూ న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి ఇచ్చిన తీర్పుపై ఈ అపీలు దరఖాస్తులు పెట్టుకొన్నారు.

రిట్‌అపీళ్లను పరిశీలించి తీర్పు చెప్పేవరకు భూమి స్వాధీనం చట్టం 4, 6 సెక్షన్లక్రింద తీసికొంటున్న చర్యలను నిలుపుదల చేయాలన్న వాదన సమర్థనీయంకాదని, అయితే ఆగస్టు 3వ తేదీ లోగా: అపీలుదారులు తమ స్వాధీనంలో ఉన్న స్థలాలనుండి వైదొలగడానికి అవకాశం కల్పిస్తున్నామని న్యాయమూర్తులు అంగీకరించారు.

న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి వెంకటరిట్‌పిటిషన్లను కొట్టివేస్తూ దేవస్థానంవారు జారీచేసిన ఉత్తర్వులు యాత్రికుల సౌకర్యానికి ఉద్దేశించినవి, శ్రీ వేంకటేశ్వరస్వామి నిధులు, ఆస్తులు పెంచడానికి ఉద్దేశించలేదని మార్కెట్, కాంటీన్, ఇతర సౌకర్యాలను ఏర్పరచడమే దేవస్థానం ఆశయమని పేర్కొన్నారు.

ఆహారధాన్య ఉత్పత్తిలో ఆంధ్ర ముందంజ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 3: వ్యవసాయాభివృద్ధి కార్యక్రమం క్రింద 11.8 లక్షల టన్నుల మేరకు అదనంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేస్తే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయోత్పత్తి సాధనలో ఉన్నత స్థాయిని అందుకున్నట్లవుతుంది.

1967—68 లో సుమారు 87 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయ్యాయి. కొత్త లక్ష్యాన్ని అనుసరించి 98.8 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తిని పెంచవచ్చునని వ్యవసాయశాఖ డైరెక్టరు డాక్టర్ టి. వి. రెడ్డి చెప్పారు.

చిన్న పెద్ద తరహా నీటి పారుదల పథకాలను త్వరగా అమలు పరచడంద్వారా అదనపు ఉత్పత్తిని సాధించవచ్చు. సమగ్ర పథకాల క్రింద ఎక్కువ దిగుబడి నిచ్చే టి. ఎన్. 1, ఐ. ఆర్. 8 వంగడాల వాడకాన్ని ఎక్కువ చేస్తారు.

ఎక్కువ దిగుబడి నిచ్చే వరి వంగడాలను అదనంగా 7.6 లక్షల ఎకరాలలోను, 80,000 ఎకరాలలో జొన్న, 90,000ఎకరాలలో సజ్జ, 75,800 ఎకరాలలో మొక్కజొన్న వండిస్తారు.

ఈ వంగడాలవల్ల సుమారు 6.9 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతాయి.

1.7 లక్షల ఎకరాల మేరకు నీటిపారుదల సౌకర్యాలను విస్తరించడం వల్ల 4.9 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా ఉత్పత్తి అవుతాయి. సుమారు 11,000 టన్నుల మేరకు విత్తనాలు ప్రభుత్వం వద్ద నిల్వలో ఉన్నాయి. ఇవి కాక, 10.8 లక్షల టన్నులు సహజంగా ఉత్పత్తి అయినవి కూడా ఉన్నాయి. అందువల్ల రాష్ట్రంలో మంచి విత్తనాల కొరత ఉండబోదు.

ఎరువులు

రసాయనిక ఎరువుల పరిస్థితి కూడా సంతృప్తికరంగానే ఉన్నది. సుమారు 11.5 లక్షల టన్నుల రసాయనిక ఎరువులు అవసరం కాగలవని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే సహకార సంఘాలలో 3 లక్షల టన్నుల ఎరువులు నిల్వలో ఉన్నాయి. ఇవి కాక ప్రైవేటు వాణిజ్య సంస్థలో సుమారు ఒక లక్ష టన్నుల ఎరువులు ఉన్నాయి. విశాఖపట్నంలోని కోరమండల్ రసాయనిక ఎరువుల కర్మాగారం ఖరీఫ్‌వంట కాలంలో ఒక లక్ష టన్నుల మేరకు రసాయనిక ఎరువులు ఉత్పత్తి చేస్తుంది.

రబి వంట కాలంలో 3.5 లక్షల టన్నుల ఎరువులు కేంద్రం సరఫరా చేస్తుంది. కోరమండల్ ఫ్యాక్టరీ 1.5 లక్షలటన్నుల ఉత్పత్తి చేస్తుంది. ప్రైవేటు వాణిజ్య సంస్థలో సుమారు లక్ష టన్నుల మేరకు లభ్యం అవుతాయి. అంటే, రాష్ట్రానికి కావలసిన 6.98 లక్షల టన్నులు పోను 1. 98 లక్షల టన్నులు మిగులుతవి.

అమ్మోనియం ఫాస్ఫేటును రైతులు విరివిగా వాడుతున్నారు. దీని తరువాత యూరియా, అమ్మోనియా సల్ఫేటు వాడకంలో ఉన్నాయి.

క్రిమి సంహారక ఔషధాలు

క్రిమి సంహారక ఔషధాల పరిస్థితి కూడా సంతృప్తి కరంగానే ఉన్నది. ప్రభుత్వం దగ్గర రు. 40 లక్షల విలువైన సంహారక ఔషధాలు ఉన్నాయి. ఖరీఫ్ వంట కాలంలో మరొక 30 లక్షల విలువైన మందులను నిల్వచేస్తారు. అంటే మొత్తం రు. 70 లక్షల విలువైన క్రిమి సంహారక ఔషధాలు రైతులకు లభిస్తాయి.

రైతులకు ఋణసౌకర్యాలు కూడా బాగానే ఉన్నాయి. ఎరువులఋణాలక్రింద రు. 20.4 కోట్ల మేరకు ఋణాలు యివ్వడానికి వ్యవసాయ శాఖ ఆదనా వేసింది. ప్రభుత్వం దీనిని ఆమోదించవచ్చు. సహకార బ్యాంకులు రు. 20 కోట్ల మేరకు స్వల్పకాల ఋణాలను మంజూరు చేస్తున్నాయి. తోటల అభివృద్ధికి గాను స్టేట్ బ్యాంకు అవు ఇండియా ఋణాలు ఇవ్వడానికిమొట మొదటి సారిగా నిర్ణయించింది.

రాష్ట్రంలో లాటరీలను క్రమబద్ధంచేసే బిల్లు

శాసనసభలో మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రతిపాదన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్ జూలై 3:—

ఆంధ్రప్రదేశ్ లాటరీలబిల్లును న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసనసభలో ప్రతిపాదించారు. రాష్ట్రంలో లాటరీలు, రాఫిల్స్‌ను క్రమబద్ధంచేసి, అదుపులో ఉంచడం ఈ బిల్లు లక్ష్యం.

అక్రమ లాభాలకు ఒడిగట్టే కొన్ని లాటరీ ఏజెన్సీలు రాష్ట్రంలో విచ్చలవిడిగా రాఫిల్ టికెట్లు, లాటరీ టిక్కెట్లు అమ్మడంద్వారా ప్రజల్ని వంచించి, వారి కష్టార్జితాన్ని కొల్లగొట్టడం జరుగుతున్నదని, లాటరీల నిర్వహణను అదుపులో పెట్టడానికి గాని, డబ్బు వసూళ్ళను క్రమబద్ధం చేయడానికి గాని, భారత శిక్షాస్మృతిలోని 294 (ఎ) సెక్షన్ తగినంతగా ఉపకరించడంలేదు కనుక, ఈ బిల్లు తలపెట్టినట్టు బిల్లు లక్ష్యాలు, కారణాలలో పేర్కొనబడినవి.

లాటరీలు, రాఫిల్సుకు లైసెన్సు పద్ధతి ప్రవేశపెట్టడానికి ఈ బిల్లులో సంకల్పించారు

ఈ బిల్లు ప్రకారం 'ఎంటర్‌టైన్‌మెంట్ లాటరీలు' నిర్వహించే వ్యక్తి తన ఖర్చులు పోగా టిక్కెట్ల అమ్మకం పై వచ్చిన మొత్తం వసూళ్ళ నన్నింటినీ తానే స్వాధీనం చేసుకోవడానికి వీలులేదు. బహుమతులు వెయ్యి రూపాయల మొత్తానికి మించి ఉండరాదు.

భారత శిక్షాస్మృతిలోని 294(ఎ) సెక్షన్ ను రద్దు చేయించడానికికూడా ఈ బిల్లులో అవకాశం కల్పించబడినది.



విదేశద్రవ్యం అవసరంలేని పరిశ్రమలకు లైసెన్స్ పద్ధతినుంచి మినహాయింపు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) న్యూఢిల్లీ, జూలై 3 — విదేశద్రవ్యం అవసరంలేని పరిశ్రమలను లైసెన్సింగు పద్ధతి నుంచి మినహాయించాలంటూ ప్రణాళికా సంఘం చేసిన సూచనను కేంద్ర పారిశ్రామిక సలహా మండలి ఆమోదించింది.

అన్ని ప్రధాన పరిశ్రమలకు, కీలక పరిశ్రమలకు ఇకముందు కూడా లైసెన్సింగు పద్ధతి వర్తింప చేయాలనే ప్రతిపాదనను నిన్న ఇక్కడ సమావేశమైన కేంద్ర సలహా మండలి స్థాయీసంఘం అంగీకరించింది.

సాంప్రదాయకమైన పరిశ్రమలకు, చిన్న పరిశ్రమలకు ఇప్పటి మినహాయింపువల్ల రక్షణ లభిస్తుందని ప్రణాళికా సంఘంసభ్యుడు శ్రీ ఆర్. వెంకటరామన్ సాయా సంఘం సమావేశంలో వివరించారు.

ఒకే విధమైన సాంకేతిక పరిజ్ఞానం సంపాదించడం కోసం పలువురు విదేశీయులతోఒప్పందాలు జరుపు కొనవలసిన అవసరం లేదని సంఘ సభ్యులలో పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో జరుపుకొన్న ఒప్పందాలుఅంతమైతే వాటిని తిరిగి పొడిగించరాదని సభ్యులు అభిప్రాయ పడ్డారు. అయితే సాంకేతిక పరిజ్ఞానం ఇతర దేశాల వారివద్ద నుంచి పొందడంపై ఆంక్షవిధించడం ఆచరణ సాధ్యం కాదని కొందరి అభిప్రాయం.

బస్సు, మోటారుసైకిల్ ఢీ కొని ఒకని మృతి

ఈమని, జూలై 3: తెనాలి సమీపంలోని నైకుంఠపురంవద్ద జూన్ 29 వ తేదీ మధ్యాహ్నం కొల్లూరునుండి తెనాలి వస్తూన్న ఆర్. టి. సి. బస్సు ఒక మోటారుసైకిలును ఢీకొన్న కారణంగా, మోటారు సైకిలుపై ప్రయాణంచేస్తున్న శ్రీ ఎ. గోపాలకృష్ణారెడ్డి (వల్లభాపురంవాస్తవ్యులు, పి.డబ్ల్యు.డి కంట్రాక్టరు) శ్రీ అవుకుసాంబిరెడ్డి (పి. యు. సి విద్యార్థి) ప్రమాదమునకుతోడైరి. శ్రీ సాంబిరెడ్డి తెనాలి గవర్నమెంటు ఆసుపత్రిలో తర్వాత మరణించారు.

చకస్లవేకియాకు హెచ్చరిక

(1వ పేజి తరువాయి)

మూలకునెట్టి, శిఖరాగ్ర సమావేశాన్ని ఒకే ఒక అంశానికి పరిమితం చెయ్యాలనుకొన్నాయి. అది సామ్రాజ్యవాద ప్రతికూల్యం.

చైనాను దూరం చెయ్యాలనే ఆదుర్దాలో రష్యా శిఖరాగ్రసమావేశం జరిపింది, సెకింగ్‌కు వ్యతిరేకంగా ఒక నిర్ణయం చేయించడానికి, తన విధానాలకు భిన్నంగా వర్తించే పార్టీలలో సంభవిస్తున్న పరిణామాలను కూర్చించడానికి దృష్యములు ప్రయత్నించసాగారు. ఇది ముఖ్యంగా చకస్లవేకియాకు వర్తిస్తుంది.

సోవియట్ కూటం నుంచి రుమేనియా ఈ వరకే విడిపోవడం, ప్రాగ్ కొత్త పునరుజ్జీవన విధానాన్ని అనుసరించడంతో కమ్యూనిస్టు కూటమి బహు దుర్బలమై పోయిందనే చెప్పవచ్చు.

విశాఖవద్ద మరొక ఎరువుల ఫ్యాక్టరీకి అవకాశం

న్యూఢిల్లీ, జూలై 3: విశాఖపటణం వద్ద 'నాప్తా' ఫీడినకు అధారంగా 150000 టన్నుల నత్రజని ఎరువుల ఉత్పత్తికి వీలుగా ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు అమెరికా నుండి మరొక ప్రతిపాదన వచ్చింది. ఈ ప్రతిపాదనను ఆమోదించే అవకాశం కూడా ఉంది.

రెండువారాల క్రితం ఈ ప్రతిపాదన కేంద్ర పెట్రోలియమ్ రసాయనిక ఎరువుల పరిశ్రమ శాఖకు అందినది. ఈ ప్రతిపాదన సరిలయిందని కేంద్రంలో భావిస్తున్నారు.

ఇదికాక మరి రెండు ప్రతిపాదనలు ఉన్నాయి. ఒకటి గోవానద్ద బిర్లా సంస్థల యూజమాన్యాన ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు సంబంధించిన ప్రతిపాదన ఒకటి ఉంది. మీర్జాపూర్ వద్ద మరొక ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు సంబంధించిన ప్రతిపాదన ఉంది.

మొత్తం మీద ఈ ప్రతిపాదనల పల్ల ఎరువుల పరిశ్రమ పరిస్థితి లశజనకంగా ఉంటుంది.

విద్యా రంగంలో సంస్కరణలు

(1 వ పేజి తరువాయి)

వ్యతిరేకించవలసిన అంశం ఏదీలేదని అన్నారు. కాని ఆంధ్రప్రాంతంలో 10 సంవత్సరాలుగా ఈ శాసనం అమలులో ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక విద్యాసంస్థను కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదని అన్నారు. మంత్రి జోక్యం కలిగించుకొని ఇది సభ్యుని భ్రమ మాత్రమేనని అన్నారు.

ఆంధ్రలో ఇంతవరకు జరిగినది శూన్యం కాగా ఈ బిల్లును తెలంగాణాకు వర్తింప చేయడం అనవసరమని శ్రీ కె. మునిస్వామి సూచించారు.

శ్రీమతి ఈశ్వరీబాయి ప్రసంగిస్తూ 1957 ఆంధ్రప్రాంతాలలో శాసనాన్ని అమలు జరిపినప్పటికీ ఇంతవరకు ఎట్టి చర్య తీసికొని ప్రభుత్వం పూర్తిగా అసమర్థమైనదని విమర్శించారు. అధ్యక్షస్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ జోక్యం కలిగించుకొని ప్రభుత్వానికి బిల్లువల్ల సంక్రమించే అధికారాలు మీకు ఇష్టంలేదా అని ప్రశ్నించారు. దీనికి సమాధానమిస్తూ, శాసనంవల్ల సంక్రమించే అధికారాలను ప్రభుత్వం వినియోగించుకోలేదని శ్రీమతి ఈశ్వరీబాయి అన్నారు.

శ్రీ కె.ఎస్. నారాయణ (కాంగ్రెస్) ప్రసంగిస్తూ ఈ బిల్లు చాల ముఖ్యమైనదని అన్నాను. జంటనగరాలలో పాఠశాల పరిస్థితిపై తాను ప్రతిపాదించిన కాల్‌అటెన్షన్ తీర్మానాన్ని ప్రస్తావించారు. ఈ పాఠశాలలో విద్యార్థుల మీద ట్యూషన్‌ఫీజు భారం ఎక్కువకావడమే కాక ఆఖరుకు పున్నకాలను వలాని దుకాణంలోనే కొనాలన్న నిబంధనలు కలవని అన్నారు.

ప్రభుత్వమే తగిన చర్యలు తీసికోగలిగితే ఈ బిల్లు కావలసిన అధికారాలను ఇస్తున్నదని స్వతంత్రపారి సభ్యుడు శ్రీ సత్యనారాయణ చౌదరి అన్నారు. ప్రాథమిక పాఠశాలలనుండి యూనివర్శిటీస్థాయివరకుప్రైవేట్ యాజమాన్యాధీన పాఠశాలలన్నిటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని శ్రీ ఆర్. సత్యనారాయణ సూచించారు.

శ్రీ జి.కె.వెంకటరెడ్డి (కాంగ్రెస్)మాట్లాడుతూ జంటనగరాలలో ఇటీవల హఠాత్తుగా ఏర్పాటయిన ఇంగ్లీషు మీడియమ్ పాఠశాలలు ధనికుల అవసరాలను తీర్చడానికి ఉద్దేశించబడినవని అన్నారు. సమితి పాఠశాలలో విపరీతమైన అవినీతి కలదని, చెపుతూ తన కుమారునకు ఉద్యోగం నిమిత్తం 1200 రూపాయాలను లంచంగా ఇవ్వవలసి వచ్చిందని తెలియజేశారు.

శ్రీ పూలసుబ్బయ్య ప్రసంగిస్తూ ఆంధ్రప్రాంతంలో శాసనం అమలులో ఉన్నప్పటికీ, ఇంతవరకు ఎటి చర్య తీసికోలేదని విమర్శించారు. ఆంధ్రప్రాంతంలో కొన్ని పాటశాలలు ప్రభుత్వం తీసికొన్న తరువాత పరిస్థితి మరింత అధ్వాన్నమయినదని శ్రీ ఎమ్.బి. వరాంకుశం విమర్శించారు.

ఎయిడెడ్ పాఠశాలల్లో అవినీతి మరింత ఎక్కువని, వాటిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని శ్రీ ఎ. రామచంద్రారెడ్డి సూచన చేశారు. బిల్లును పట రాలకు మాత్రమే వర్తింపచేయాలని శ్రీ జంగారెడ్డి సూచన చేశారు.

విద్యామంత్రి శ్రీ రాఘవులు బిల్లుపై చర్చను ముగిస్తూ బిల్లుద్వారా బ్రహ్మాండమైన సంస్కరణలు అమలు జరగగలవని సభ్యులు ఆశించరాదని అన్నారు. విద్యారంగానికి సంబంధించిన సమగ్రమైన బిల్లును శాసనసభలో త్వరలో ప్రవేశపెట గలమని, దీనివల్ల విద్యా సంస్థలలో గల అవినీతి, అక్రమాలను తొలగించవచ్చునని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 37 వేల ప్రైవేట్ పాటశాలలు కలవని, అక్కడక్కడ కొన్ని అక్రమాలు ఉండవచ్చునని అంగీకరిస్తూ, శాసనసభ్యులు తగిన సూచనలు చేస్తే, తాను పరిశీలించగలనని హామీ యిచ్చారు.

బిల్లును ప్రతిపాదించ వలసిన సమయంలో మంత్రి రాఘవులు తన స్థానంలో లేరు. అధ్యక్షస్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ శ్రీ నాయుడు మంత్రి పేరు పిలిచినతరువాత కొంతసేపటికి విద్యామంత్రి లోనికి వచ్చి బిల్లును ప్రతిపాదించారు.

కేరళలో బియ్యం సబ్సిడీ రద్దు

త్రివేంద్రమ్, జూలై 3: కేరళలో బియ్యానికి సబ్సిడీని రద్దు చేశారు.

దీనివల్ల ప్రతి కిలో బియ్యానికి 27 పైసల వంతున ధర పెరుగుతుంది. జూలై

సంగ్రహ ప్రకటనలు

సవరణ

హిందూపురం మునిసిపాలిటీ

ది. 25.6.68 తేది ఆంధ్రప్రభలో టెండర్లు వంపగోరుచూ ప్రచురించిన టెండరు నోటీసులో కడపటి తేది 4.7.68 నుంచి 10.7.68 వరకు పొడిగింపబడినది.

(సం) హెచ్.కె. నారాయణమూర్తి,
సెక్రటరీ, ఇన్‌చార్జి.

EDUCATIONAL

సిస్టెంట్ స్టేషనుమాస్టర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నల్స్‌గను, టెలిఫోన్ ఆపరేటర్ ఉద్యోగములకు శిక్షణ ఇవ్వబడును. స్కాలర్‌షిప్పు గలవు. ఉచిత వివరములకు: విద్యార్థులు తెలుపుము.

A T. & W.T COLLEGE,
(Recognised. Govt. Regd Estd. 1957)
Pandaripuram— Guntur-2

కావలెను

ఆకర్షణీయమైన మా బొమ్మల కేలండర్లకు, ఇతర 1969 ప్రాడక్టులకు ఆర్డర్లు సేకరించుటకు సమర్థతగల కమిషన్ ఏజంట్లు కావలెను. ఉచిత వివరములకు వ్రాయండి.

DHAM OFFSET WORKS,
Post Bag No. 16, Sivakasi (S.I.)

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్‌లో కో ఆపరేటివ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ల ఉద్యోగమునకు పర్సన్—ఇన్—చార్జిచే దరఖాస్తులు కోరడమైనది. అభ్యర్థులు కో ఆపరేషనులో పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమోతోగాని హైయ్యర్ డిప్లమోతోగాని, పరిగణన పొందిన యూనివర్శిటీలో గ్రాడ్యుయేట్లుగాని కో ఆపరేషనులో ఎం.ఎ. లుగాని అయి వుండవలెను. వయస్సు 35 సం.లు మించరాదు.

కోఆపరేటివు రంగంలో అనుభవంగల వారికి ప్రాధాన్యమివ్వడమగును. జీతం స్కేలు రు 150—10—200 లున్నూ రాష్ట్ర గవర్నమెంటు ఉద్యోగులకు యిచ్చే అలవెన్సులున్ను వెలకు స్థిరంగా రు 60—టి.ఏ. యున్నూ యిస్తారు. పెలెక్టు అయిన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ స్టేట్‌లో ఎచ్చటనైనా పనిచేయవలెను. ఉద్యోగములు తాత్కాలికము. అయినా కొనసాగవచ్చును. దరఖాస్తు ఫారము రు 2— చెల్లించి హైదరాబాద్, గన్‌ఫౌండ్రి నిజాం కాలేజి ప్రక్కన యూనియన్ ఆఫీసునుంచి పొందవచ్చును. దరఖాస్తులు 31—7—68 సా. 5గం. వరకు తీసుకొనడమగును.

(సం) టి. రామనుబ్బారెడ్డి
సెక్రటరి.

EDUCATIONAL

శ్రీ గౌతమి విద్యాపీఠం
రాజమహేంద్రవరం
1968—69 6వ ప్రకటన

1. మా ఓరియంటలు హైస్కూలులో పనిచేయుటకు ఈ క్రింది అర్హతలుగల ఉపాధ్యాయులు కావలెను.
(1) సంస్కృతం గ్రేడ్ 1
—డిటో— గ్రేడ్ 2
విద్యాప్రవీణ (టెలుగు) వ్యాకరణం అండ్ సాహిత్యం)
(2) మ్యూజిక్ టీచరు: హయ్యర్ గ్రేడ్ టి.టి.సి.
అర్హతలుగల వారు సర్టిఫికెట్లు కాపీలను దరఖాస్తుతో సెక్రటరీ గార్కి పంపుచూ కాపీని ఓరియంటల్ స్కూల్స్ ఇన్‌స్పెక్టర్ విజయవాడ—3 వారికిన్నీ పంపవలెను.
(2) ఈ సంవత్సరం 1) భాషాప్రవీణ అడ్మిషన్ టెస్ట్‌కోర్సు 2) గవర్నమెంట్‌సంస్కృతం ఎంట్రెంస్ కోర్సుల తరగతులు ప్రారంభింపబడినవి. చదువదలచినవారు వెంటనే ఫీజులు చెల్లించి చేరవలెను.

కాం. జి. గోపాలరావు,
అడ్వకేటు, కార్యదర్శి

WANTED

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారిచే మరియు మద్రాసు ప్రభుత్వముచే నడుపబడు లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు ప్రవేశములు.

గవర్నమెంటు రికగ్నైజ్‌డు కోర్సులు శిక్షణ: కనిష్టము 7 మాసములు. పాఠములు తెలుగులో బోధింపబడును.

అర్హతలు: 3వ ఫారం ప్యాస్ 9,10, 11 12, ఎస్.ఎస్.ఎల్.సి., హెచ్. ఎస్. సి. మెట్రిక్యులేషన్ ప్యాస్ లేక తప్పినవారు చేరవచ్చును.

ఉద్యోగములు:— ప్యాసైన విద్యార్థులు అగ్రికల్చర్ డిపార్టుమెంటులో ఫీల్డుమెన్, మేస్త్రీలుగను, మరియు అగ్రికల్చర్ టీచర్లుగను క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్స్‌గా పనిచేసి నెలకు రు 130 నుండి 180 వరకు సంపాదించవచ్చును.

పూర్తి వివరములు, మరియు నిర్ణీతమైన దరఖాస్తు ఫారములకు రు 2.50 వేరుగాగాని లేక ఎం.ఒ. ద్వారాగాని చెల్లించి పొందవచ్చును.

కరస్పాండెంటు.

శ్రీ వేంకటేశ్వర అగ్రికల్చరల్ ఇన్‌స్టిట్యూట్, స్టేషన్ రోడ్డు. పోస్: 648 (హెచ్.పి.) వరంగల్—2.

బ్రాంచీలు:— గాంధిరోడ్డు, డి.సి.ఎం.ఎస్. నమీనాపము కరీంనగర్.
2. పన్నుశైన్, ఆరండల్‌పేట,గుంటూరు—2

ప్రకటనలు

నెలకు రు 10— ఎలుయిదాలో అపాన్ మోడల్ ఆల్ వరల్డ్ 3 బాండ్ ట్రాన్సిస్టర్: పొందండి **PRINCE TRADERS, Post Box 1406, Delhi.**

చిట్ టెండరు నోటీసు

రంగరాయ మెడికల్ కాలేజి
కాకినాడ.

ది గువవసికి సీల్డు టెండర్లు సెక్రటరీ, రంగరాయ మెడికల్ కాలేజి, కాకినాడ వారిచే 24.7.68 సా. 5 గం.వరకు 'ఏ' తరగతి ఫర్నిచరు కంట్రాక్టర్లనుంచి కోరడమైనది.

టెండరు షెడ్యూల్సుకు దరఖాస్తులు తీసుకొను కడపటి తేది 15—7—68.

కాకినాడ గవర్నమెంటు జనరల్ ఆస్పత్రి సమీపమములో కొత్తగా నిర్మించిన పేరా—క్లినికల్ డిపార్టుమెంటుల లెక్చరు హాలుల్ నం. ఇ. ఆర్. ఎం. సి/1/68—69 డ్రాయింగు ప్రకారం కొయ్య లెక్చర్ గ్యాలరీ ఏర్పాటు చేయుట.

పూర్తిచేయవలసిన కాలం: రెండు నెలలు.

పని సుమారు విలువ: రు 25,000 —

కంట్రాక్టు ఫారం: కె2

టెండరు ఫారములు, షెడూల్స్ ఖరీదు: సెట్టు 1కి రు 15—

టెండరుతో చెల్లించవలసిన ధరావతు సొమ్ము డిపాజిట్టు రు. 625 —

సెక్రటరీ.
గవర్నింగు బాడి.

వేలం నోటీసు

కొత్తపేట పంచాయతి సమితి

త్రిప్రార్థుగోదావరిజిల్లా కొత్తపేట తాలూకా కొత్తపేట పంచాయతి సమితి ఆధ్వర్యమున నడిపిన రూరల్ కమ్యూనిటీ వర్క్‌షాపు ది 1—2—68 నుండి మూసివేయబడినది. అందుగల మిషనరీ యూపత్తుతో సహా సదరు వర్క్‌షాపు లీజుపాలు రైటు రెండు సం.ములకు పెట్టికూగా వేలము వేయబడును. కావున పాడదలచినవారు ఈ సమితి కార్యాలయమునందు ది 22—7—68 తేది ఉదయం 11—00 గంటలకు జరుగు వేలం పాటలో పాల్గొనవచ్చును. ఈ పాట విషయమై షరతులు వగైరాలు స్వయముగా గాని వ్రాతమూలకముగాగాని ఈ కార్యాలయము నుండి పొందవచ్చును. సర్వహక్కులు సమితి మండలవికాసాధికారి వారిది.

బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్
పంచాయతి సమితి, కొత్తపేట

టెండరు నోటీసులు

పెదనందిపాడు గ్రామ పంచాయతి

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా పెదనందిపాడు గ్రామ పంచాయతీలో ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ది 6—7—68 న సాయంత్రం 4 గంటలవరకు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని వారి అధికారము పొందిన వారిచేగాని స్వీకరించబడును. అదేరోజ 5 గం.లకు టెండర్లు తెరువబడును. ఇతర విషయములు ఆఫీసు వేళలయందు తెలుసుకొనవచ్చును. ధరావత్తు నూటికి రు 5—00లు చెల్లించవలెను.

మట్టిరోడ్లు	రు. 3270—00
సైడుకాల్వలు	రు. 2200—00
ఆర్.సి.సి. తూములమీదమట్టి లోటు	రు. 920—00

బండి వెంకటేశ్వరు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

గుండెపుడి గ్రామ పంచాయతి

ఖమ్మం జిల్లా కొత్తగూడెం తాలూకా గుండెపుడి గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ చూపబడిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ది 15—7—68 తేదీ మధ్యాహ్నం 2 గంటలవరకు సర్పంచ్ గారిచే గాని వారి అధికారము పొందిన వారిచేగాని తీసికొనబడును. అదేరోజ మధ్యాహ్నం 3 గంటలకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. పంచాయతీ రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండియే సదరు టెండర్లు తీసికొనబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును. ఎట్టి కారణం తెలుపకుండా ఏ టెండరునుగాని అన్ని టెండర్లనుకాని తిరస్కరించే అధికారం పంచాయతీ సర్పంచ్‌గారికి కలదు.

1. కాకర్ల
కొత్తగొల్లశేషుపాలం నుండి ధారా కృష్ణమూర్తిపాలంవరకు మట్టిరోడ్డు.
ఎస్టిమేటు మొత్తం రు 5000 —
డిపాజిట్టు రు 250 —
2. కాకర్ల
ధారాకృష్ణమూర్తి చేనువద్దగల బుడుగుకు కల్వర్టు కట్టుట.
ఎస్టిమేటు మొత్తం రు 2000 —
డిపాజిట్టు రు 100 —
3. గుండెపుడి
బండెలదొడ్డి కాంపౌండు గోడకట్టుట.
ఎస్టిమేటు మొత్తం రు 2000 —
డిపాజిటు రు 100 —
4. గానుగపాడు
ఇంటర్నల్ రోడ్డుపై "లోలెవల్ కాజ్‌వే"
ఎస్టిమేటు మొత్తం రు 4700 —
డిపాజిటు రు 235 —
5. గానుగపాడు
ఇంటర్నల్ రోడ్డుపై "రోడ్డుడాన్".
ఎస్టిమేటు మొత్తం రు 2000 —
డిపాజిటు రు 100 —

సర్పంచ్.

జ్యోతిషము

పరంపరా ప్రాప్త ప్రాచీన రహస్య కేరళ, వాస్తు, జ్యోతిష్యముద్రిక శాస్త్ర పరిశోధనా ప్రవీణులు ప్రొఫెసర్: "పేరూరు శర్మ" గారు వచ్చియున్నారు. క్యాంపు 'శాంతి కేఫ్" గాంధినగరం — విజయవాడ. కొద్దిరోజులే ఇక్కడ ఉంటారు.

ఏజంట్లు కావలెను

రబ్బరు స్టాంపులు ఆర్డర్లు సేకరించి పంపినచో 1 రూ. కు 40 పైసలు కమీషను.

శ్రీ గణపతి రబ్బరుస్టాంపువర్క్స్ అగ్రహారం. గుడియాత్తం. ఎస్.ఎ.

EDUCATIONAL

విజయా టెక్నికల్ ఇండస్ట్రియల్ టైయినింగ్ స్కూల్. ఉయ్యూరు. గన్నవరం తాలూకా కృష్ణాజిల్లా.

పై పాఠశాలలో (1) టైలరింగ్ (2) ప్రింటింగ్. వీవింగ్ బాలికలకు ఉచిత భోజనముతో 2 సం.లు శిక్షణ ఇవ్వబడును. చేరదలచినవారు 12—7—68తేగా 1 రూ. ఎం.ఒ. చేసిన అప్లికేషన్స్ రూల్స్‌పొందవచ్చును. ఇందుచేరుటకు 6వ త.నుండి 11వ.త. అర్హులు.

Correspondent

విద్యావిషయము

ది ఉమెన్ వెల్‌ఫేర్ టెక్నికల్ టీచర్సు అండ్ క్రాఫ్ట్సు ట్రైనింగ్ స్కూల్, బ్రాడీపేట, 4వ లైను, 10 అడ్డరోడ్డు,గుంటూరు—2.

Recognised by the Govt. of A P.

1. కటింగ్ అండ్ టైలరింగ్—2సం.లు. (2) డ్రాయింగు —2 సం.లు. పై కోర్సులందు టెక్నికల్ టీచర్లుగా శిక్షణ పొందగోరు స్త్రీలనుండి దరఖాస్తులు వెంటనే కోరబడుచున్నవి. విద్యార్హత:— రెండవ తరగతి కనీసము ప్యాసై యుండవలయును.వయస్సు 13 సం.లకు పైగా 18 సం.లకు లోపుగా యుండవలయును. హాస్టలు వసతి కలదు. ప్రాస్పెక్టస్ దరఖాస్తు ఫారాలకు రు 2 — ఎం.ఒ. చేసినాని, స్వయముగానాగాని కరస్పాండెంటు నుండి పొందవచ్చును. 15.7.68 వరకు అడ్మిటు చేసుకొనబడును.

Correspondent.

EDUCATIONAL

శ్రీమతి సూర్యకాంతం కాలేజి ఇండస్ట్రియల్ ట్రైనింగు స్కూలు, రేలంగి. తణుకు తా. వ.గో. జిల్లా. (ఆ.ప్ర)
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుచే పరిగణన పొందినది.

పై స్కూలునందు ఈ క్రింది కోర్సులలో శిక్షణ పొందుటకు విద్యార్థినీ, విద్యారులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. గ్యాస్ అండ్ ఆర్క్ వెల్డింగు 2 సం.లు
2. ఫిట్టర్స్ 2 సం.లు
3. టైపురైటింగు 1 సం.ము
4. కేన్ అండ్ బెంబూ రతన్ వర్క్ 2సం.లు
5. టైలరింగు, లేదు ఎంబ్రాయిడరీ 2సంలు

ట్రైనింగు కాలమునందు ఉచిత భోజన వసతి సౌకర్యములు గలవు. 5వ తరగతి మొదలు ఆపై చదువు వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ నిమిత్తము కరస్పాండెంటు గార్కి 2 రూ.లు ఎం.వో.చేసి పొందగోరుచున్నాము.

ఎస్. భూషణము
మేనేజర్ అండ్ కరస్పాండెంటు.

కావలెను

ఆంధ్ర హైస్కూల్. ఖరగ్‌పూర్
(ఏ. పై. ఎం. ఏ. చే స్థాపితము)

పశ్చిమ బెంగాల్, ఖరగ్‌పూరు, ఆంధ్ర హైస్కూలులో, వెంటనే నియామకమునకు దిగువ టీచింగ్ స్టాఫుకు దరఖాస్తులు కోరడమైనది. సూపర్ అన్యుయేషన్ వయస్సు 60 సం.లు. సర్వీసు తృప్తికరంగా వున్నచో సర్విస్ ఎక్స్‌టెన్షన్ 65 సం.ల వరకు ఇస్తారు. 60 సం. లోపువారు దరఖాస్తు పెట్టవచ్చును. అనుభవము మంచి శక్తి సామర్థ్యములు గల అభ్యర్థులకు హెచ్చు ప్రారంభ జీతం యివ్వడమగును.

1. హెడ్‌మాస్టరు—ఒకరు
అర్హతలు: సెకండ్‌క్లాస్ మాస్టర్స్ లేదా ఆనర్సు డిగ్రీ—బి.ఇడి లేదా బి.టి. తోను, పరిగణన పొందిన ఏ హైస్కూలులో అయినా హెడ్‌మాస్టరుగా అయిదు సంవత్సరముల అనుభవముతోను.
జీతం స్కేలు: రు 350—10—450—15—525. ఇంకను స్కూలు డి.ఏ. రు 17.50 గవర్నమెంటు డి.ఏ. రు 56 —నియామకమును కలకత్తా సెకండరీ ఎడ్యుకేషన్, పశ్చిమ బెంగాల్ బోర్డు ఆమోదించిన మీదట.
2. తెలుగు పండిట్స్: (ఇద్దరు)
అర్హతలు: ఉభయభాషా ప్రవీణ. లేదా భాషాప్రవీణ— మెట్రిక్ లేదా ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసు అర్హతలు కలవారికి ప్రాధాన్యం యివ్వడమగును.
జీతం స్కేలు: రు 160—7—223—8—295 ఇంకను స్కూలు డి.ఏ. రు 17.50 గవర్నమెంటుడి.ఏ.రు56—నియామకమును కలకత్తా సెకండరీ ఎడ్యుకేషన్ పశ్చిమబెంగాల్ బోర్డు ఆమోదించిన మీదట.

దరఖాస్తులు దిగువ సంతకందారుకు 15—7—68 వరకు చేరవలెను.

ఎస్.రామారావు, సెక్రటరి
ఆంధ్రహైస్కూల్, ఖరగ్‌పూర్.

శాసనసభ్యుని అరెస్టుపై ఒరిస్సా అసెంబ్లీలో తర్జన భర్జన

హక్కుల కమిటీ నివేదికపై చర్చ

జరగాలన్న ప్రతిపక్ష తీర్మానం తిరస్కృతి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

భువనేశ్వర్, జూలై 3: క్రిమినల్ కేసులో చిక్కుకునిఉన్న ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ అకులానంద్ బెహిరా అరెస్టువ్యవహారంపై సభాహక్కుల కమిటి అందజేసిన నివేదికను చర్చించాలని కోరుతూ ప్రతిపక్షాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఒరిస్సా అసెంబ్లీ నిన్న త్రోసిపుచ్చి శాసనసభ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని స్పృశించింది.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ వనమాలి బాబు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, సభవారు కొంతసేపు చర్చించిన పిదప, ఈ వ్యవహారాన్ని తిరిగి హక్కులకమిటీకి నివేదించాలని కోరారు.

సభాపతి శ్రీ నందకిశోర్ మిశ్రా తీర్మానాన్ని ఓటింగుకు పెట్టడం ప్రతిపక్షాలవారికే గాక, ప్రభుత్వ పక్షం వారికికూడా ఆశ్చర్యం కలిగించింది. ప్రతిపక్ష సభ్యులు డివిజన్ కోరగా, తీర్మానాన్నివ్యతిరేకిస్తూ 54 వోట్లు అనుకూలంగా 39 వోట్లు వచ్చి, తీర్మానం వీగిపోయింది.

ఓటింగు ముగిసిన కొద్ది నిమిషాల తర్వాత లంచ్‌విరామసమయంలో సభ్యులు బయటకు వచ్చి ఈ ఓటింగు అంతర్మాన్ని, దాని సిద్ధక బాధకాలను గురించి లాబీలలో తర్జన భర్జనలు ప్రారంభించారు.

తమ తీర్మానాన్ని త్రోసివుచడం సభ్యుల హక్కులకు భంగం కలిగించడమే అవుతుందని, ప్రతిపక్ష వాయకులు ఏకగ్రీవంగా వాదించారు.

అరెస్టు ఉదంతం

1964 సంవత్సరం నాటి ఒక క్రిమినల్ కేసును పురస్కరించుకుని, శాసనసభలో ప్రజాసోషలిను సభ్యుడైన శ్రీ అకులానంద బెహిరా అరెస్టు ఫలితంగా ఈ సభాహక్కుల సమస్య ఉత్పన్న మయింది. శ్రీ బెహిరాను అరెస్టు చేసినట్లు సభాపతికి మేజిస్ట్రేట్ తెలియజేశారా లేదా అన్న విషయాన్ని కనుగొనే బాధ్యతహక్కుల కమిటీకి అప్పగించబడింది.

గత ఏడాది ఫిబ్రవరిలో కటక్‌లోని ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేటు తనపై నాన్—బెయిలబుల్ వారెంట్ జారీచేయగా, శ్రీ బెహిరా మేజిస్ట్రేట్ కోర్టుకు వెళ్ళి లొంగిపోయారు. బెయిల్‌మీద విడుదలకు శ్రీ బెహిరా పెట్టుకున్న పిటిషన్‌ను, లోగడ శ్రీ బెహిరా అతని న్యాయవాది ఆరు సందర్భాలలో అక్రమంగా వ్యవహారాంతరస్థకారణంపై,మేజిస్ట్రేట్‌కోర్టు నిరాకరించింది. శ్రీ బెహిరాను రిమాండులో జెయిలు కస్టడీలో ఉంచాలని కోర్టు ఉత్తర్వులు జారీచేసినప్పటికీ ఆయన్ని జెయిలుకు పంపలేదు. బెయిల్‌పై విడుదలకు జిల్లా సెషన్సు జడ్జి ఉత్తర్వు చేసేవరకు ఆయన్ని పోలీసు స్టేషనులో కూర్చోవడానికి కోర్టు అనుమతించింది.

శ్రీ బెహిరా తాను శాసనసభ్యుడనగాని, తన క్లయింటు ఒరిస్సా అసెంబ్లీలో సభ్యుడు అని ఆయన న్యాయవాదిగాని కోర్టువారికి తెలియజేయలేదని హక్కులకమిటీ విచారణలో మెజిస్ట్రేట్ తెలియజేశారు.

శ్రీ బెహిరా అయితే తాను శాసనసభ్యుడనని కోర్టువారికి వ్యాజ్యావకంగా తెలియజేసినట్లు హక్కులకమిటీకి విన్నవించారు.

హక్కులకమిటీకి సమర్పించిన సంజాయిషీలో శ్రీ బెహిరా శాసనసభ్యుడన్న విషయం తనకుతెలియదని, శాసనసభకు చెందిన ఏ సభ్యుని హక్కులకు భంగంకలిగించే తలంపు ఎంతమాత్రం తనకులేదని మేజిస్ట్రేట్ స్పష్టంచేశారు.

హక్కులకమిటీ ఈ విషయాలన్నిటినీ పరిశీలించి, ఈ వ్యవహారం అంతతీవ్రమైనదికాదని, కాబట్టి ఎటువంటిచర్య గైకొనవలసిన అగత్యంలేదని సిఫార్సు చేసింది. కాకపోతే న్యాయస్థానాలలో శాసనసభ్యులను గుర్తుపట్టడానికి ప్రత్యేకమైన ఏర్పాటు ఉండాలని, అఫీషియల్ గెజెట్‌లో సభ్యులపేర్లను ప్రచురించడం సరిపోదని హక్కులకమిటీ అభిప్రాయం వెలిబుచ్చింది. తీర్మానాన్ని ప్రతిపాదించిన కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ వనమాలిబాబు ప్రసంగిస్తూ హక్కుల కమిటీ అన్ని విషయాలను పరిశీలించినట్టు తోచడంలేదని అన్నారు. శాసనసభ్యులను కోర్టు గుర్తుపట్టడానికి గెజెట్‌లో వారిపేర్లు ప్రచురించడంచాలని, లేకపోతే ఏ మేజిస్ట్రేట్ అయినా, తనముందు ఉన్న ముద్దాయి శాసనసభ్యుడు అవునో కాదో తెలుసికొనడానికి ఎటువంటి ఆధారంలేదని బుకాయించడానికి అవకాశం ఏర్పడుతుందని వాదించారు.

విముక్త జాతుల హాస్టళ్ళకు రికగ్నిషన్

వెంటనే ఇవ్వాలని హాస్టల్ మేనేజర్ల సమావేశం అభ్యర్థన

కంచికచర్ల, జూలై 3: కృష్ణాజిల్లా అదివాసి, సంచార, విముక్తజాతుల హాస్టళ్ల మేనేజర్ల సంఘం సమావేశం శ్రీ పొన్నా సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.

అనేక వ్యయ ప్రయాసలకు లోనై నడిపిన దాదాపు 15 హాస్టళ్లకు రాష్ట్ర ప్రభుత్వం జూలై మొదటి వారంలోపుగా రికగ్నిషన్ ఇచ్చి ఈ ఏడు హాస్టళ్ల నిర్వహణకు తద్వారా ఈ జాతుల విద్యావ్యాప్తికి తోడ్పడ వలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీయుతులు చదల జానకిరామారావు,పాలపర్తి వీరయ్య, సుబ్బదాస్, అమ్రియానాయక్, కె. పుల్లయ్యరత్నం, బతిమియా, టి.నాగయ్య, పొన్నా కోటేశ్వరరావు ప్రభుతులు ప్రసంగించారు.

గిరిజనవిముక్త జాతుల విద్యార్థులను రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పులు రద్దు చేయరాదని ఈసభ తీర్మానించింది.

శ్రీ చదల జానకిరామారావు అధ్యక్షులుగా, శ్రీ పఠాన్ అమ్రియానాయక్ ప్రధాన కార్యదర్శిగా ఈ సంఘానికి ఎన్నికైనారు.

అర్హులకు జీతాలు బదులు భూములు కేటాయింపు

రాష్ట్రమంత్రి శ్రీ రామలింగరాజు ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 2: తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాల అర్చకుల ప్రతినిధులు రాష్ట్ర ధర్మాదాయ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు సన్నిధాన నిన్న సాయంత్రం కమిషనర్ సమక్షంలో సమావేశం జరిపారు. ఆంధ్ర రాష్ట్ర అర్చక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రంగనాథాచారి విజ్ఞప్తినిచ్చి జీతాలు బదులు అర్చకులకు భూములు కేటాయిస్తారని నిర్ణయం చేసినట్లు మంత్రి ప్రకటించారు.

రాష్ట్రంలో ఏడువున్నర లక్షల అర్చకులకు ప్రయోజనం చేకూర్చుతూచేసిన ఈ నిర్ణయం పట్ల అర్చక ప్రతినిధివర్గం హర్షం వెలిబుచ్చింది. ధూప, దీప, నైవేద్యాలకు రోజూ అయ్యే ఖర్చు నిమిత్తం కూడా కొత్తచట్టం క్రింద భూములు కేటాయించవలసిందిగా ఆయన ధర్మాదాయ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ ప్రకటన పట్ల ప్రతినిధివర్గం సంతృప్తి ప్రకటించారు.

వివరాలు సేకరించి, భూమి కేటాయింపు కార్యక్రమాన్ని ఒక నెల వ్యవధిలో అమలు జరిగేటట్లు చూడడానికి కమిషనర్ అంగీకరించారు.

రాష్ట్రాలకు కేంద్రం ఆర్థిక సహాయం

11, 12 తేదీలలో చర్చలు

బెంగుళూరు, జూలై 3: నాల్గవ ప్రణాళికలో రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే ఆర్థిక సహాయం పద్ధతిని గూర్చి చర్చించడానికి జూలై 11,12 తేదీలలో న్యూఢిల్లీలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థికమంత్రులు సమావేశమవనున్నారు.

తాడేపల్లిగూడెంలో తెన్నేటి నగర్

మాజీ సైనికుల సహకారసంఘం కృషి

విశాఖ, జూలై 3: ప్రపంచ యుద్ధ కాలంలో విమాన క్షేత్రంగా ఉపయోగించబడిన పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెంలోని సుమారు 700ఎకరాలస్థలాన్ని 'దయాల్ బాగ్' సమానాలో అన్ని సౌకర్యాలు గలిగిన ఆధునిక పట్టణ ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి తలపెట్టారు.

రక్షణశాఖకు చెందిన ఈ భూమిని తాడేపల్లిగూడెం ఎక్స్—సర్వీస్‌మెన్ సహకార సేద్యపు సంఘానికి 'లీజు'కు ఇచ్చారు. అయితే, ముముందు రక్షణ అవసరాలకు ఈ భూమి అవసరమయితే ఎట్టి షరతు లేకుండా దీనిని తిరిగి ఇచ్చివేయాలని రక్షణశాఖ పేర్కొన్నది.

అనుమతి లేకుండా అక్రమంగా ఆక్రమించుకున్నవారిని ఖాళీ చేయించిన తర్వాత ఈ సహకారసంఘం పై స్థలంలో నివాస గృహాలు, ఒక గెస్ట్ హౌస్, సైనిక స్కూలు, ఒక డిస్పెన్సరీ నిర్మించి, తదితర సదుపాయాలు కల్పించి వివిధ పరిశ్రమలకు 100 ఎకరాలు కేటాయించడానికి తలపెట్టింది. మిగిలిన భూమిని సాగు చేస్తారు.

ఈ స్థలాన్ని సాసైటీకి ఇవ్వడానికై రక్షణ మంత్రికి నచ్చచెప్పినందుకు కృతజ్ఞతగా ఈ పట్టణ ప్రాంతానికి 'తెన్నేటి విశ్వనాథం నగర్' అని పేరు పెడతారు. సాసైటీకి చెందిన శ్రీ జాంపూడి పురుషోత్తం, శ్రీ కె. వి. సాంబశివరావులు ఈ నగరాన్ని నిర్మించడానికి కృషిచేస్తున్నారు. (మ. వి.)

వ్యవసాయ విపణి వీధి

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, జూలై 3

వేరుశనగ క్వాలిటీ 80 కె. జి. లు)	రు. 93—00
మంచి నేనవి వంట)	రు. 97—25
ఆముదాలు 100కె.జి.లు	రు. 95—00
వేరుశనగ నూనె 10 కె.జి.లు	రు. 22—75
ఆముదం 10 కె.జి.లు	రు. 19—75
వేరుశనగ పిట్టు 70 కె.జి.లు	రు. 35—00
ఆముదం పిట్టు 70 కె.జి.లు)	రు. 25—50
వేరుశనగ నూనె (టాంకు) క్వింటాల్	రు. 222—00

ఆదోని మార్కెట్

ఆదోని, జూలై 3—

వేరుశనగ నూనె (10 కి	22—20
వేరుశనగ విత్తులు (100 కి)	114—00
వేరుశనగ పిట్టు (టన్ను)	470—00
పత్తి విత్తనాలు (లక్ష్మి)	44—00
పొరం	57—00

ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు, జూలై 3:—

వేరుశనగ నూనె (10 కి)	21—75
వేరుశనగ చెక్క (70 కి)	34—50
వేరుశనగకాయలు (40 కి)	32—50
వేరుశనగ విత్తనాలు (240 కి)	268—00

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూలై 3:

ఆముదాలు సెప్టెంబరు)	రు. 98—00
పత్తివిత్తులు జూలై	రు. 49—25
అవిశె సెప్టెంబరు)	రు. 113—37

నూనెవిత్తుల రెడీ ధరలు

వేరుశనగ క్వాలిటీ) రెడి	రు. 119—00
వేరుశనగ బోల్డు (100 కె.జి.లు	రు. 116—00
ఆముదాలు బోల్డు	రు. 94—50
ఆముదాలు స్మాల్	రు. 96—00
అవిశె బోల్డు	రు. 111—00
సైఫర్	రు. 93—00

నూనె ధరలు

వేరుశనగ (10 కె.జి.లు)	రు. 23—15
ఆముదం (మెడిసిన్)	రు. 24—50
" బి. ఎస్. ఎస్.	రు. 23—50
అవిశె	రు. 22—25
పత్తినూనె	రు. 21—50
కొబ్బరినూనె	రు. 44—00

షరాబు వ్యాపారం

బొంబాయి, జూలై 3:

996వ రకం వెండి కె.జి.	రు. 533—00
916 వ రకం	రు. 528—00
బంగారం	రు. 161—00

గానుగపిండి ధరలు

వేరుశనగఎక్స్‌పెల్లర్(టన్ను)	రు. 522—00
ఆముదం పిండి	రు. 425—00

విజయవాడ ధాన్యం ధరలు

విజయవాడ, జూలై 3:—

ధాన్యం:	
సంబర్లు ఒకటవ రకం	—
అక్కుళ్లు రెండవ రకం	66—66
బియ్యం:	
సంబర్లు ఒకటవరకం	115—00
అక్కుళ్లు రెండవరకం	102—00
వేరుశనగ:	
విజయవాడ నూనె	233—40
గుంటూరు (నూనె)	240—00
వేరుశనగ పప్పు.	
కడప	112—50
చిత్తూరు	115—00
వేరుశనగనూనె:	
చిత్తూరు	250—00
తెనాలి	242—50
అపరాలు	
విజయవాడ:	
మినుపబులు	104—00
పెసలు	98—00
శనగలు	82—00
గుంటూరు:	
కందులు	98—00
మినుపబులు	108—00
పెసలు	10[illegible]—00
శనగలు	80—00
బెల్లం	
అనకాపల్లి	
1 వ రకం	195—00
2 వ రకం.	174—50
3 వ రకం	1[illegible]2—50
పాండూపురం	
1 వ రకం	222—00
2 వ రకం	205—00
3 వ రకం	193—00
చిత్తూరు:	
1 వ రకం	180—00
2 వ రకం	150—00
3 వ రకం	140—00
పసుపు:	
కడప	
కొమ్ములు	230—00
దుంపలు	230—00
పొగాకు (ఉత్తరాది)	
విజయవాడ	260—00
మిర్చి:	
గుంటూరు	
1 వ రకం	160—00
2 వ రకం

అస్సాం కొండ ప్రజలకు స్వయంపాలిత రాష్ట్రం

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సూచన

న్యూఢిల్లీ, జూలై 2

భారత దేశంలో భాగంగా అస్సాంకొండ ప్రాంతాల ప్రజలకు స్వయం పరిపాలక రాష్ట్రం యేర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం నేడు స్వాతంత్ర్యాయంగా అంగీకరించింది.

గత మూడురోజులుగా యిక్కడ వర్షము సాగిస్తున్న కేంద్ర కార్యవర్గం దేశ రాజకీయ, ఆర్థిక పరిస్థితి పై చర్చ అవతలపెట్టి అస్సాం కొండజిల్లా సమస్యను చర్చించింది.

ఈ సమస్యపై శ్రీ భవానీసేన్ యిచ్చిన నివేదికను చర్చించిన అనంతరం కేంద్ర కార్యవర్గం అస్సాం పునర్వ్యవస్థీకరణ ఏ పద్ధతులపై చేయాలో యే రూపంలో స్వయం నిర్ణయాధికారం యివ్వాలో ఆ వివరాలను తయారుచేయడానికి 5 గురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని యేర్పాటు చేసింది.

ఈ ఉపసంఘంలో శ్రీ జగన్నాథ్ వర్మార్, శ్రీ జోగేంద్రశర్మ, శ్రీ మహంతి, శ్రీ ప్రకాశ్‌రాయ్, శ్రీ భవానీసేన్ వున్నారు.

కార్యవర్గ చర్చలను శ్రీ భవానీసేన్ సవిస్తరంగా వారికి వివరిస్తూ ఒక ప్రత్యేక ప్రాంతంలో యెక్కువగా అడివాసులు మెజారిటీగా వుంటే వారికి, తమ హక్కులు రక్షించుకొనే దానికి పరిపాలనా వ్యవహారాలలో ఒకరకమైన స్వయం నిర్ణయాధికారం యివ్వాలని కార్యవర్గం స్థూలంగా అభిప్రాయ పడిందని అన్నారు.

కొండజాతుల ప్రయోజనాలను రక్షించే, రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు అనుకొన్న ప్రయోజనాలను తీర్చలేకపోయిందని కేంద్ర కార్యవర్గం ఏకగ్రీవంగా అభిప్రాయ పడిందని అన్నారు.

కొండ ప్రజలకు స్వయం పరిపాలక రాష్ట్రంకావాలని స్వాతంత్ర్యాయంగా అంగీకరించడం అంటే అనేక ప్రాంతాలలో చెలాచెదురుగా వున్న 500 జాతులకు ప్రత్యేక రాష్ట్రాలు యేర్పాటు చేయడాన్ని కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తుందన్న అర్థంకాదని అన్నారు.

స్వయంనిర్ణయాధికారం హక్కు ఏ ప్రాంతాలకు యివ్వాలో ఆ ప్రాంతాలను ఉపసంఘం పరిశీలిస్తున్నదని అన్నారు. వచ్చే కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశంలో యీ నివేదికను పునఃపరిశీలిస్తామని ఆయన అన్నారు.

భారత దేశంలో భాగంగా కొండప్రజలకు స్వయం పాలిత హక్కు యివ్వాలని, అన్ని సహాయాలు యిచ్చి నాగాభూమి ప్రభుత్వాన్ని ఏటూరగా చేయాలన్న విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ యిదివరకే సూచించిందని శ్రీ భవానీసేన్ చెప్పాడు.

కేంద్రంతో సంబంధాల పునరాలోచన

ఫైనాన్స్ కమిషన్‌కు కేరళ విజ్ఞప్తి

న్యూఢిల్లీ జూలై 2

తమకు కేటాయించబడిన ఎదురు నష్టాలను సక్రమంగా నిర్వర్తించేనిమిత్తం రాష్ట్రాలకు సరిపడినన్ని నిధులు సమాకూరేలా కేంద్రానికి, రాష్ట్రాలకూ మధ్యగల ఆర్థిక సంబంధాలను పునరాలోచించాలని కేరళ రాష్ట్రం నేడు ఫైనాన్స్ కమిషన్‌కు తెలియజేసింది.

1969 - 70 కి కేరళ ఆర్థికావసరాలను గూర్చి ముఖ్యమంత్రి శ్రీ నంబూదిరిపాడ్, ఆర్థికమంత్రి శ్రీ పి. కె. కుంజు నేడిక్కడ ఫైనాన్స్ కమిషన్ ముందు తమ వాదను వినిపించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర రెవెన్యూ రు. 131 కోట్లలో కేంద్రం రాష్ట్రానికి రు. 61 కోట్లను ఇవ్వాల్సి వుందని శ్రీ కుంజు తెలియచేశారు. దీని అర్థం రాష్ట్ర రెవెన్యూలో 40 శాతంపై రాష్ట్రానికి ఏమీ అధికారం లేనట్లయిందని ఆయన అన్నారు.

రాష్ట్రాల ఆర్థిక వనరులకు తగినట్లుగా సమ్మతి విధించేందుకు వీలుగా రాజ్యాంగంలోని 7 వ షెడ్యూలును సవరించాలని ఆయన కోరారు.

భూమిశిస్తు రద్దు చేసి, భూమి విలువపై పన్ను వేయాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అయితే రాష్ట్రాలకు ఆదాయం పెరిగేటట్లు ఏదైనా ఏర్పాటు లేదా ప్రత్యామ్నాయ ఏర్పాటు ఏదీ లేదని ఆయన అన్నారు.

బియ్యం సరఫరా పరిస్థితి మెరుగుదల

గత రెండు నెలలోనూ తమ రాష్ట్రానికి బియ్యం సరఫరా పరిస్థితి మెరుగయ్యిందని శ్రీ నంబూదిరిపాడ్ నేడిక్కడ అన్నారు.

పత్రికలవారితో మాట్లాడుతూ పెట్టెండు తరువాత ఈ పరిస్థితి వుంటుందన్న గ్యారంటీ ఏదీలేదని ఆయన అన్నారు.

బియ్యం దరఫు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీని రెవెన్యూఖర్చుగా పరిగణించాలని ఫైనాన్స్‌కమిషన్‌కు తెలియజేసినట్లు ఆయన వెల్లడించారు.

ఐక్యసంఘటనలోని రెండు పక్షాల మధ్య (మార్క్సిస్టు, కమ్యూనిస్టుపార్టీల) ఇటీవల జరిగిన ప్రతిపాదనలు జరిగి నప్పటికీ తమప్రభుత్వం పట్టి ఆర్డినెన్సులూ లేక వని చేస్తూనే వుంటుందనాయన అన్నారు.

బెంగాల్ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

న్యూఢిల్లీ, జూలై 2

పశ్చిమబెంగాల్ పదవంతర ఎన్నికలలో పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను, రెండు స్థానాలకుతప్ప కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ నేడిక్కడ ఆమోదించింది.

ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ సిఫారసు చేసిన 210 పేర్లలో (మొత్తం స్థానాలు 230) 278 పేర్లను ఎన్నికల సంఘం ఆమోదించింది.

రెండు స్థానాల విషయంలో మార్పులు జరిగాయి. సంగో రెండు స్థానాల విషయం యింకా తేల్చలేదు.

పి. సి. ఘోష్‌కు స్థానం

ఎన్నికలసంఘం ఎన్నికచేసిన 278మంది లోనూ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. ఘోష్, ఆయనకోడాలు కాంగ్రెస్‌లో తిరిగి చేరిన మరొక 8 మంది కూడా వున్నారు.

నాగా సమస్యకు శాంతియుత పరిష్కారం

అజ్ఞాత నాగుల సూచన

కొహిమా, జూలై 2

భారతదేశంలో భాగంగానే నాగా సమస్యకు శాంతియుత పరిష్కారం కావాలని తుయెన్‌సాంగ్ జిల్లాలోని అజ్ఞాత నాగులు నిలుపు యిచ్చినట్లు అధికారవర్గం ద్వారా తెలుస్తున్నది.

ఈ ప్రాంత అజ్ఞాతనాగా నాయకుడు తగ్గిబాంగ్‌లో నిన్న తుయెన్‌సాంగ్‌లో యేర్పాటు చేసిన జరంగనభలో యీ మేరకు ఒక తీర్మానం ఆమోదించారు.

ఈ సమావేశానికి యీ జిల్లాలోని పౌర, సైనిక అజ్ఞాత "అధికారులు" పాల్గొన్నారు.

కరెన్సీ, విదేశాంగ విధానం, మొత్తం రక్షణ బాధ్యతలపై మాత్రమే భారత ప్రభుత్వానికి అజమాయిషీ వుండేటట్లుగా యీ రాజకీయ పరిష్కారం నాగాలకు గరిష్ట స్వయం ప్రతిపత్తియివ్వాలని యీ తీర్మానం తెలిపింది.

నాగా భూమి ప్రభుత్వ విజ్ఞప్తి

శాంతి భంగం కలిగే ఏ విధానమైనా తమకు వ్యతిరేకమని నాగా భూమి ప్రభుత్వం కేంద్రానికి తెలియచేసినట్లు భావింప బడుతున్నది.

నాగాభూమి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గత వారం కేంద్ర దక్షిణాది ఉద్యోగులను కలుసుకొన్నప్పుడు ఈ విషయం చెప్పారు.

కెనడా బ్యాంకు వడ్డీ రేటు తగ్గింపు

ఒట్టావా, జూలై 1

కెనడా బ్యాంకు నేడు వడ్డీ రేటును 7½ శాతం నుండి 7 శాతంకు తగ్గిస్తున్నట్లు ఒక ప్రకటన చేసింది.

గతరెండు నెల్లో వడ్డీరేటును మార్పు చేస్తూ చేసిన ప్రకటనలో ఇది 15 వది. ఈ కాలంలోనే కెనడా డాలరు సంక్షోభంలో పడ్డందున ఈ మార్పులు చేయవలసి వచ్చింది

నక్సల్‌బరీ వాదులకు కఠిన శిక్షలు

డార్జిలింగ్ జడ్జిచే

డార్జిలింగ్, జూలై 2

ప్రముఖ నక్సల్‌బరీ నాయకులు శ్రీయుతులు జంగల్ సంతాల్, అలీ మహమ్మద్, ముజిబర్ రెహ్మాన్, జోగేష్‌దాస్, కార్తిక్‌దాస్, పక్షోడ్‌సింగ్‌లకు దోషులకు పాల్పడ్డారన్న నేరంపై జిల్లా సెషన్సు జడ్జి నేడిక్కడ పది సంవత్సరాల కఠిన కారాగారవాస శిక్షవిధించాడు.

దొంగిలించబడిన తుపాకిని కలిగివున్నారని శ్రీ జంగల్ సంతాల్‌పై చేయబడిన మరొక ఆరోపణను న్యాయమూర్తి కొట్టివేశాడు.

శ్రీ జంగల్ సంతాల్‌కు ఇంతకుముందే ఫిబ్రవరి 24 న మరొక కేసులో 7 సంవత్సరాల కఠిన కారాగారవాసం విధించబడింది.

గత సంవత్సరం జూన్ 10 న శ్రీ జంగల్‌సంతాల్ మరియు నక్సల్‌బరీవాదు మరొక 25మందితో కలిసి గైసూయింగ్ అనే అతని ఇంటిని దోపిడీ చేశారని ప్రాసిక్యూషన్ కథనం.

ఎస్టేటులు తాము నిరపరాధులని తెలియచేశారు. తమ తరపున న్యాయవాదిని పెట్టుకోవటానికి నిరాకరించి తామే వాదించారు.

మతవిద్వేషాన్ని అణచివేయడానికి శాసనరీత్యా చర్యలు

హోంశాఖ ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గ ఆమోదం

న్యూఢిల్లీ జూలై 2

దేశంలో మతతత్వాన్ని అణచివేయడానికి వీలుగా జాతీయ సమైక్యత మండలి చేసిన సిఫార్సులను అమలుపరచడానికి శాసనరీత్యా అనేక చర్యలు తీసుకవచ్చేందుకు హోంమంత్రిత్వశాఖ చేసిన ప్రతిపాదనలను కేంద్ర మంత్రివర్గం నేడు ఆమోదించింది.

వచ్చే పార్లమెంటు సమావేశంలో యీ దర్యాప్తు తీసుకోవడతాయి. వాటిలో యీ కింది విషయాలుంటాయి:

1 వివిధ జాతుల మధ్య మతతత్వాన్ని చెడుతలంపును రెచ్చగొట్టడానికి ప్రయత్నించేవారిని యెదుర్కొనడానికి, ప్రస్తుతం వున్న బైలా కిషను 5 సంవత్సరాలకు పెంచడానికి భారత శిక్షాస్మృతి యొక్క 153 - ఎ సెక్షన్‌ను సవరిస్తారు. ప్రార్థనస్థలాలలో మత సంబంధ నేరాలు చేసేవారికి కనీసం రెండు సంవత్సరాల శిక్ష విధించడం

2 వివిధ పక్షాలమధ్య మతశత్రుత్వం ఉద్దేశంతో వదంతులు ప్రచారం చెయ్యడం, గందరగోళపరిచే వార్తలు అభిప్రాయాలు ప్రచురించడాన్ని ఎదుర్కోడానికి ది ఎ. సి. సి. 505 సెక్షన్‌ను సవరించడం. ఈ నేరాలకు 153 ఎ క్రింద ప్రతిపాదించబడిన శిక్ష విధిస్తారు.

3. వంశాచార ప్రత్యేక అధికారాల వ్యతిరేక చట్టం 1958 మార్చిలో, కేంద్ర చట్టం ఒకటి తయారు చేయడం. మతతత్వ విద్వేషాన్ని పెంచడం, మత సామరస్యాన్ని దెబ్బతీసే రెచ్చగొట్టే, వాస్తవంగాని, గందరగోళపరిచే, అభిప్రాయాలను, వార్తలను ఎదుర్కోవడంగా నిరోధించడం యీ చట్టం ఉద్దేశ్యం.

4. అవి మత వ్యవహారాలకు సంబంధించినట్లయితే 153.ఎ, 5 5 బి. సి. సి. క్రింద చేయబడిన నేరాలను న్యాయాధికరణ విచారించేటట్లు చేయడానికి నేరస్థవహారాల. నిబంధనావళి 11 వ షెడ్యూలును సవరించడం,

5 బి సి. సి. 153 ఎ. 505 బి. సి. సి సెక్షన్ కింద ప్రాసిక్యూషన్‌ను మంజూరు చేయడానికి జిల్లా మేజిస్ట్రేట్‌లకు బి సి. సి. 196 వ సెక్షన్‌ను సవరించడం.

6. మత వ్యవహారాలకు సంబంధించి బి సి. సి. 505, లేక 153 ఎ సెక్షన్ క్రింద శిక్షింపబడిన నేరాల క్రింద శిక్ష విధించబడిన వ్యక్తులు, ఆ శిక్ష విధించబడిన తేదీ నుండి ఆరు సంవత్సరాలవరకు శాసన సభ్యులుగా పార్లమెంటు సభ్యులుగా వుండడానికి అనర్హులుగా చేయడానికి 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలో 8 సెక్షన్‌లో సవరించడం.

ఈదర్యాప్తు నమ్మకపరిచే వచ్చే పార్లమెంటు సమావేశం జరిగేటట్లు చేయాలని ప్రభుత్వం పట్టుదలగా వున్నట్లు తెలియస్తున్నది.

బిల్లులను తయారు చేయడంలో హోంమంత్రిత్వశాఖ న్యాయశాఖ సంప్రదిస్తున్నది.

'భూదాన కర్ణుడికి బంజరు పట్టా'

ఆంధ్ర ప్రభుత్వ గుడ్డిదర్బారు

హైదరాబాదు, జూలై 2

భూదాన యజ్ఞానికి 2 వేల ఎకరాల భూమిని దానంచేసిన ఒక వ్యక్తికి రెవిన్యూ శాఖ అధికారులు భూమిలేని పేదగా చిత్రించి 10 ఎకరాల బంజరును మంజూరు చేశారు.

ఆంధ్ర ప్రభుత్వ గుడ్డి దర్బారులో ఈ విచిత్రోదంతం తత్కాలంలో జరిగిందని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ కె. మునుస్వామి నేడు రాష్ట్ర శాసనసభలో వెలడించారు.

భూదానం చేసిన ఈ వ్యక్తి పత్రికలు పోలోలోనమాసేసి మంచి పనికారం ఇవ్వాయనీ, అయితే రెవిన్యూ అధికారులు ఆ వ్యక్తిని "భూమిలేని పేదవాడే" చిత్రించాడనీ ఆయన వెల్లడించారు.

సోవియట్‌కు అమెరికా క్షమాపణ

దారితప్పిన సైనిక విమానం విషయమై

వాషింగ్టన్, జూలై 2

సోవియట్ భూభాగమైన కురిలిన్ ద్వీపాలపై తమ సైనిక విమానం ఎగురుతున్నదన్న సోవియట్ ప్రభుత్వానికి అమెరికా క్షమాపణ చెప్పినట్లు అధ్యక్షభవన ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

231 మంది సైనికులతో వెళుతున్న డి. సి. 8 అమెరికా విమానం మొన్న సోవియట్ గగనతలాన్ని అతిక్రమించగా సోవియట్ విమానాలు దానిని బలవంతంగా దించివేశాయి.

క్షమాపణ చెప్పిన అనంతరం విమానాన్ని, అందులోని సైనికులను విడుదల చేయడానికి సోవియట్ ప్రభుత్వం అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు.

అమెరికా విమానం టోక్యో చేరిక

టోక్యో జూలై 3

తమ భూభాగంలోకి ప్రవేశించగా సోవియట్‌వారు రెండు రోజుల క్రితం నిర్బంధించిన అమెరికా విమానం, నిన్న రాత్రి విడుదలై యీ రోజు టోక్యో సమీపంలోని ఒక విమానాశ్రయానికి వచ్చింది.

ఈ విమానంలో విమర్శకులు వెళుతున్న అమెరికా సైనికులు వున్నారు.

మావోకో ప్రతిపాదనకు భారత్ హర్షం

న్యూఢిల్లీ, జూలై 2

పూర్తి నిరాయుధీకరణ కోసం సోవియట్ చేసిన ప్రతిపాదనలు అత్యంత ముఖ్యమైన నూతన పరిణామం' అని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వ్యాఖ్యానించారు.

నిన్నమాస్కోలో అణ్యస్త్రాన్యాప్తి విరోధక ఒప్పందంపై జరిగిన సంతకాల సందర్భంగా 9 ప్రతిపాదనలతోగూడిన ఒక మెమోరాండమును అన్నిదేశాల ప్రభుత్వాలకు పంపినట్లు కోసిగిన్ వెల్లడించాడు.

ఈ నెల 16న జెనీవాలో తిరిగి సంభాషణ కానున్న 18 దేశాల నిరాయుధీకరణ మహాసభలో అర్థవంతమైన చర్చలు జరుగగలవన్న ఆశాభావాన్ని ఆ ప్రతినిధి వ్యక్తం చేశారు.

ముడినూనె ధరను తగ్గించడానికి విదేశీ కంపెనీల నిరాకరణ

న్యూఢిల్లీ, జూలై 3

దేశంలోని వివిధ శుద్ధిచేసే కర్మాగారాలు ఇరాన్‌నుంచి తాము దిగుమతి చేసే క్రూడాయిల్ తీసుకుంటే బ్యారెల్‌కు మూడేసి సెంట్లు తొమ్మిదిగా ధర తగ్గించి యిస్తామని ఇరాన్ షెల్ కార్టెల్స్, ఎస్సో వగైరా మూడు కంపెనీలు భారత ప్రభుత్వంతో బేరమాడుతున్నవి.

ఈ ధర తగ్గింపువల్ల భారత ప్రభుత్వానికి ఒక కోటి 10 లక్షల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని, ముడి పదార్థం దిగుమతులను యిస్తున్న వాటి కంటే భారీ టాంకర్లను వాడుకుంటే, అదనంగా మరో కోటి పదిలక్షల రూపాయల మొత్తం మిగులుతుందని ఆ కంపెనీలు పత్రికాముఖంగా రసాయనాల మంత్రిత్వశాఖ వారికి యిస్తున్నవి.

ఈ క్రూడాయిల్ ధరను మరింత తగ్గించాలని ప్రభుత్వం ఆ కంపెనీలను కోరుతున్నది.

సూయజ్ కాలువ మూసివేసిన పరిణామగా నల్లనూనెలో నూనె అయిపోవడం దీనికు ఎక్కువగా దోహదం చేశాయి. అదేగాక ఇరాన్ ఈ సంవత్సరం దయచేసి పరిశీలనను కంటోల్ చేసే అంతర్జాతీయ కర్మాగారాలతో ఒప్పందానికివచ్చి ఉత్పత్తిని పెంచింది. ఈ దయను సంతకానికి ఏర్పాటు చేసుకోవడం యీ సూచు గుత్తసంస్థలకు పెద్ద సమస్యగావుంది.

మౌలిక, పరిశ్రమలకు లైసెన్సులు కొనసాగింపు

కేంద్ర సలహామండలి స్థాయీసంఘం ఆమోదం

న్యూఢిల్లీ, జూలై 2

లైసెన్సింగ్ విధానం, విదేశీ బాగస్వామ్యానికి సంబంధించి చర్చించే ప్రణాళికకు వున్న ప్రణాళికాసంఘ వ్యూహాన్ని పరిశ్రమల కేంద్ర సలహా మండలి స్థాయీ సంఘం స్థూలంగా నేడు ఆమోదించింది.

ఈస్థాయీ సంఘ సమావేశం నేడిక్కడ జరిగింది.

ప్రణాళికా సంఘ సభ్యులు వున్న ప్రతిపాదనలను ప్రణాళికా సంఘంలో పరిశ్రమల వ్యవహారాలను చూస్తున్న శ్రీ ఆర్ వెంకట్రామన్ యీ స్థాయీ సంఘ సభ్యులకు వివరించారు. అన్ని మౌలిక, కీలక పరిశ్రమలకు పారిశ్రామిక లైసెన్సులు యివ్వడం కొనసాగించాలనీ విదేశీ మారక ద్రవ్యం అడగవి, లేక స్వల్పసహాయం మాత్రం అడిగే యితర పరిశ్రమలను లైసెన్సులనుండి మినహాయించవచ్చునని యీ సంఘంలో ప్రతిపాదించినట్లు తెలియచేశారు.

అన్ని సాంప్రదాయక పరిశ్రమలు, అమ్మ పరిశ్రమలకు ప్రస్తుతం వున్న ప్రత్యేక సదుపాయాలు కలగచేయబడతాయని అన్నారు.

ఫకృద్దీన్ ప్రారంభం

అంతకు ముందు పారిశ్రామికాభివృద్ధి, రసాయనాల వ్యవహారాల మంత్రి కృష్ణదీన్ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ ఎగుమతులను యెక్కువ చేయడానికి విదేశీ, విదేశాలలో బాగా పుంజుకున్న అభివృద్ధి గమనించిన మార్కెటింగ్ అవకాశాలను అనుసరించి పని చేయాలని పారిశ్రామిక దాయకులకు ఆయన అన్నారు.

జపాన్‌లో రోడ్డు ప్రమాదాల పెరుగుదల

టోక్యో, జూలై 3

జపాన్‌లో యీ సంవత్సరం మొదటి ఆరు మాసాల్లో రోడ్డు ప్రమాదాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని పోలీసుశాఖ వారు చెబుతున్నారు.

ఈ సంవత్సరం జనవరి, జూన్ మాసాల మధ్య దేశంలో యిలాంటి ప్రమాదాల్లో మరణించినవారి సంఖ్య 6315; క్షతగాత్రులు 237,115 కాగా క్రితం సంవత్సరం యిదే కాలంలో మృతులు 207 మంది, క్షతగాత్రులు 84,280 మంది.

దేశంలో 24 రైసు మిల్లుల స్థాపన

ఆహార కార్పొరేషన్ పథకం

చండీగఢ్, జూలై 3

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో దేశంలో ప్రభుత్వ ఆధ్వర్యాన వివిధ ప్రదేశాల్లో 24 బియ్యం మిల్లులు స్థాపించడం జరుగుతుంది. అని ఆహార కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ ఇ. సి పురి నిన్న యిక్కడ పత్రికల వారితో చెప్పారు.

ఈ 24 మిల్లుల స్థాపనకు రెండుకోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఆయన అన్నారు.

బోనస్‌కై ఆందోళన

(1 వ పేజీ తరువాయి)

తదితర అన్ని వ్యాపార విషయాలలోను నేడు అన్ని బ్యాంకులకంటే యిది ప్రధాన స్థానం అధిగమిస్తోంది. కాని భారత స్టేట్ బ్యాంకు మేనేజిమెంటు యీ బ్యాంకులో పని చేసే ఉద్యోగుల పట్ల సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తోంది. ఫైనాన్స్ స్టేట్ బ్యాంకు కూడా భారత స్టేట్ బ్యాంకు వలెనే తమ ఉద్యోగులకు రెండు నెలల వేతనం బోనసులు చెల్లిస్తోంది. కాని హైదరాబాద్ స్టేట్ బ్యాంకులోని సిబ్బందికి 1½ నెలల వేతనం మాత్రమే బోనసుగా యివ్వబడుతోంది. తమకుకూడా రెండు నెలలబోనసు యివ్వవలసిందిగా కోరుతూ వాల సంఘపక్షాలు హైదరాబాద్ స్టేట్‌బ్యాంకు ఉద్యోగులు ఇచ్చిన విజ్ఞప్తులు ఫలప్రదమయ్యాయి.

పరిష్కారం కాకుండావున్న బోనసు సమస్యను 1956 నుండి అన్ని ప్రధాన బ్యాంకులు భారతస్టేట్‌బ్యాంకితోనూ బ్యాంకు ఉద్యోగుల సంఘాలతో సామరస్యంగా పరిష్కారం చేసుకున్నాయి. కాని హైదరాబాదులో మాత్రం పరిష్కారం కాలేదు.

హైదరాబాదు స్టేట్‌బ్యాంకు అభివృద్ధిని నిలబెడుతూ వచ్చే సంవత్సరం తప్పనిసరిగా తగిన బోనసు యిస్తాం అని ఉద్యోగుల ప్రతినిధులు 1967 జనవరి 11న మేనేజింగ్ డైరెక్టరు వద్దకు రాయధారం వెళ్ళగా చెప్పారు. జనరల్ మేనేజరు ఎదుటనుండానే పైఏడాదంగా అయన చెప్పారు అని తెలియచేశారు.

1967 లో బ్యాంకు లాభాలు తగిన రీతిలో పెరిగాయి. కాని పూర్వపు బోనసు మాత్రమే యిచ్చారు. మేనేజింగ్ డైరెక్టరు చేసిన వాగ్దాన భంగం వల్ల ఉద్యోగులంతా ఆందోళన చేయడమన్నారు.

సమన్వయ సంఘ తీర్మానం

కేరళ మార్క్సిస్టు నాయకుని హర్షం

తిరువనంతపురం, జూలై 3

7 పార్టీల ఐక్యసంఘటన సక్రమంలేని వివిధ సమస్యలపట్ల నిందారోపణలు మానాలంటూ సమన్వయ సంఘం గతవారం చేసిన తీర్మానాన్ని హర్షిస్తూ కేరళ మార్క్సిస్టు పార్టీ ప్రధాకార్యదర్శి శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్నఇక్కడ ఒకప్రకటన విడుదలచేశారు.

ఈ తీర్మానంచేసినందుకుమాత్రం అంతా అయిపోయిందనుకోడానికి వీలు లేదు. భవిష్యత్తులో యీకభేదాభిప్రాయాలు తలెత్తవనుకోరాదు.

బొంబాయిలో ఖాదీ గ్రామోద్యోగుల సమ్మె

20 రోజులుగా విక్రయశాలలు మూత

బొంబాయి, జూలై 3

బొంబాయినగరంలో ఖాదీ గ్రామోద్యోగ మండలికి సంబంధించిన వివిధ విక్రయశాలల పని వారు నేటికి 20 రోజులుగా సమ్మె చేస్తున్నారు.

తమ సమస్యలు పరిష్కరించి మెరుగు పరచాలనీ వేతనాలు పెంచాలనీ వారు డిమాండ్ చేస్తున్నారు. మేనేజిమెంటు యింతవరకు ఎలాంటి పరిష్కారానికి సిద్ధం కావడంలేదు.

సమ్మెకు తోడుగా యీ ఉద్యోగుల నాయకుడు శ్రీ పోలం కాంబ్లే ఆమరణ నిరాహారదీక్షజరుపుతున్నాడు.

సమ్మెదాటడం యీ రోజుతో పక్షరోజు అయింది. తమ విధులలో లోకోల్లంఘనలో వలసిందిగా అర్థిస్తూ, కార్మికశాఖ మంత్రికి మెమోరాండం అందజేశారు.

పరానాపచ్చిన పంజాబ్ గోధుమ

వానకుతడిసి 17 శాతంనష్టం

పూనా, జూలై 3

ఈవారం సంతాబ్‌నుండి పూనాకువచ్చిన 21,000 బస్తాల గోధుమలో చాలా భాగం రవాణాలో వానకుతడిసిపోయింది. వరుసలో 15 లేదా 17 శాతం పూర్తిగా నష్టమైపోయింది అని జిల్లాకలెక్టర్ నిన్న స్థానిక రేషనింగ్ సలహా సమితి సమావేశంలో చెప్పాడు.

కొద్దిగా మాత్రమే తడిసిన గోధుమను పూర్తిగా ఎండబెట్టి, అది తినడానికి పనికి వస్తుందని ఆరోగ్యశాఖ ధృవీకరించిన తరువాతనే పౌరులకు అమ్మించుతామని ఆయన హామీయిచ్చాడు.

ప్రదేశ్ ధాన్యం వర్తక సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాదు, జూలై 3

ఆంధ్రప్రదేశ్ ధాన్యం వర్తకసంఘ 23వ వార్షిక సభలో శ్రీయుతులు సత్యనారాయణ గుప్తా అధ్యక్షులుగా, కొణతిపాటి వెంకటరత్నం గౌరవ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. జూన్ 21న ఆదివారం జరిగింది.

శ్రీయుతులు మోహన్‌లాల్ వ్యాస్, జి. వి. వరదరాజు ఉపాధ్యక్షులుగా, కె. ప్రకాశరావు సంయుక్త కార్యదర్శిగా, మహేంద్రప్రసాద్‌కోఠారీ కోశాధికారిగా ఎన్నికయ్యారు. కార్యవర్గం కూడా ఎన్నికైంది.

ప్రధాని చిత్రపటం ఆవిష్కరణ

హైదరాబాదు మెట్రోపాలిటన్ ఆసుపత్రిలో

హైదరాబాదు జూలై 3

స్థానిక ప్రభుత్వ మెట్రోపాలిటన్ ఆసుపత్రిలో జరిగిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చిత్రపటాన్ని ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింగరావు జూలై 1 వ తేదీన ఆవిష్కరించారు.

ఆ ఆసుపత్రి ఉద్యోగి శ్రీ డి. ప్రాంక్ ఆ చిత్రపటాన్ని తయారుచేశారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు ఆవిష్కరణ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

పరిసరాల నిర్మాణ సౌందర్యంకోసమే ఉద్యోగులను పట్టికరించడ వలసివచ్చిందనీ, దేశాభివృద్ధి కృషిలో ఉద్యోగులంతా సమాన భాగస్వాములేనని మంత్రిచెప్పారు. ఉద్యోగులలోని గూడుపుఠాణీని నైతికంగా అభివృద్ధి చేయవలసిందిగా అంకితాన్ని తిరిగిస్తానని చెప్పారు.

వైద్యోద్యోగుల కోర్కెల పరిష్కారంలో ఆరోగ్యమంత్రి మాత్రమే డాక్టర్ గౌడ్ అంతరాయమందు ప్రకటించారు.

ఉద్యోగులంతా సహకరిస్తున్నందుకు వైద్య ఆరోగ్య శాఖాధికారి శ్రీ భూషణరావు ప్రకటించారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యమంత్రికి స్వాగతం చెప్పారు.

ప్రభుత్వ మెట్రోపాలిటన్ ఆసుపత్రి ప్రాంతి యూనియన్ అధ్యక్షులు శ్రీ పాపలాల్ వందన సమర్పణ చేశారు.

కాకినాడలో రిక్షాపనివారి సమ్మె

హైదరాబాద్, జూలై 3

కాకినాడలో నిన్న ఒక రిక్షా కార్మికునికి ఒక ప్రయాణీకునికి అర్థరూపాయి చిల్లరిచే దగ్గర వర్షిన కలహం ఫలితంగా రిక్షావని వారు సమ్మెచేసినట్లు హైదరాబాద్‌కు సమాచారం అందింది.

తన పదవికి రాజీనామా యివ్వడానికి ప్రత్యేక కారణాలు ఏమీలేవని భారత అటార్నీ జనరల్ శ్రీ సి. కె. దఫ్తారీ చెప్పారు.

బాన్ ప్రభుత్వ అక్రమ చర్యలు: తూర్పుజర్మనీ ఆంక్షలు (1)

బెర్లిన్, జూలై 25

పశ్చిమ జర్మనీకి చెందిన పశ్చిమ బెర్లిన్ నగరం పశ్చిమ జర్మనీ తూర్పు సరిహద్దుకు 120 మైళ్ళ దూరాన తూర్పు జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్ నడిబొడ్డులో వుంది. ఇటీవల జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ పశ్చిమ జర్మనీకి, పశ్చిమ బెర్లిన్‌కి మధ్య రవాణా రాకపోకలకు సంబంధించిన నూతన నిబంధనలను, నీతి సూత్రాలను ప్రవేశపెట్టింది. తూర్పు జర్మనీ ప్రభుత్వం తీసుకొన్న ఈ చర్యలను విస్తారంగా పశ్చిమ యూరోపియన్ దేశాల్లోని వార్తాపత్రికలు అమెరికన్ వార్తా పత్రికలు వలెక్కి శీర్షికలను యిచ్చి ప్రముఖంగా ప్రచురించుకున్నాయి.

బాన్‌లోని, అమెరికాలోని మితవాద శక్తులు తూర్పు జర్మనీ ప్రస్తుతం తీసుకొన్న చర్యలను 'బెర్లిన్ దిగ్బంధం'గా చిత్రించి ప్రచారం చేస్తున్నాయి. కాని, పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి విల్లీ బ్రాండ్ సోవియట్ రాయబారితో రహస్యంగా సంప్రదింపులు జరిపిన తరువాత తూర్పుజర్మనీ తీసుకున్న చర్యలను వ్యతిరేకంగా పశ్చిమ జర్మనీ, ఇతర చోట్ల జరుగుతూవున్న ప్రచారాన్ని నిరాకరించాడు.

తూర్పు జర్మనీ అధికారము ప్రకారం

తూర్పుజర్మనీ సరిహద్దు కాపలాదారు ప్రతిరోజు పశ్చిమ జర్మనీ నుండి తూర్పు జర్మనీలో ప్రవేశించే వందలాది ప్రయాణీకుల పాస్‌పోర్టులపై సుత్తి, దిక్సూచి చిహ్నాలు వున్న తూర్పు జర్మనీ అధికారము దస్తు ముద్రించుకున్నారు. ఈ విధంగాయాసక్ జర్మనీపై తనకే అధికారం వుందని బాన్ ప్రభుత్వం చెప్పినదానికు ఆధారంగా తూర్పుజర్మనీ వమ్ము చేస్తూవుంది.

తూర్పుజర్మనీ ప్రభుత్వం నూతనంగా తీసుకున్న చర్యలవల్ల ప్రయాణీకులకు ఎటువంటి యిబ్బందీ కలగడం లేదు.

తూర్ప

పరీక్షా ఫలితాలు

(2 వ పేజీ తరువాయి)

23 93 95 504 05 07 10 11 665 68 83 722.

జూలాజీలో ఉత్తీర్ణులు: 1124 349 54 63 72 468 540 43 864 70 71.

2244 45 49 50 55 59 63 386 594 605 07 08 09 10 18 22 25 56

3048 53 67 370 83 91 647 53 54 55 58 62 65 66 947 50 71 72

4134 207 30 430 33 36 43 44 45 48 696 701

5008 11 13 313 17 21 22 688

6274 78 314 690 710 888 92

7014 274 80 81 83 85 86 513 21 23 618

8112 13 47 495 722

జియాలజీలో ఉత్తీర్ణులు: 2236 6243 44 56 59 66 69.

అగ్రికల్చర్‌లో ఉత్తీర్ణులు: 3967 4082

ఈక్రింది నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

1018 1119 1465 1897 2086 2225 2270 3049 3168 3369 3784 4198 4983 5193 5324 5408 6307 7253 8286 8525.

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షా ఫలితాలు నిలుపు చేయబడినవి.

1542 1624 2030 3038 3138 5016 6255 6517.

మొత్తంలో ఉత్తీర్ణులు: లేదు.

పార్టు I మొత్తంలో ఉత్తీర్ణులు: లేదు.

ఇంగ్లీషులో: 8760

II లాంగ్వేజ్‌లో: 8750 8796

పార్టు II మొత్తంలో ఉత్తీర్ణులు: లేదు.

ఏజీక్స్‌లో: లేదు.

కెమిస్ట్రీలో: 8797

హోం సైన్సుమెంటులో: లేదు.

బి. కాం.

(రివైజ్డ్ రెగ్యులేషన్స్)

మొత్తం పరీక్షలో: 3303.

పార్ట్ I లో: 677 1902 2017 18 179 239 389 446 48 62 91 581 3288.

పార్టు I లో ఇంగ్లీషు: 106 09 89 93 202 76 78 303 12 14 16 73 83 427 33 35 66 69 569 92 677 81 704 06A 42 801 03 09 64 70 77 81 82 88 89 90 93 94 95 956 66.

1007 48 49 52 53 71 166 69 72 76 83 92 96 202 03 09 13 15 26 30 31 328 47 55 66 432 33 38 42 48 518 14 16 41 42 46 57 62 65 642 46 47 96 98 797 811 20 48 84.

2008 12 14 16 101 78 82 237 45 98 302 03 04 05 06 10 11 81 82 83 92 413 20 50 53 64 55 56 57 94 571 73 78 83 85 87 746 47 96 800 53 62 63 64 70 939 40 67

3029 31-32 78 82 125 240 50 60 62 66 71 306 09 10 14 27 69

హిందీ: 179 203 08 71 330 564 67 85 604 707 47 50 51 866 903

1002 57 77 162 221 553 691 763 893 901 03 09 51

2011 13 26 296 307 08 09 65 80 86 88 447 52 562 699 700 36 38 41 93 955 3030 80 129 313 15 20 63.

పార్ట్ II నందు ఉత్తీర్ణులు: 271 435 1691 1828 2198 2238 2939 65 3260.

ఎకానమిక్స్: 181 83 84 87 94 95 97 99 200 01 04 06 07 08 10 11 16 17 19 59 303 10 14 16 17 19 21 23 25 27 28 29 31 32 33 34 81 418 19 20 22 23 25 26 29 31 32 64 65 67 98 550 60 62 64 65 69 70 73 75 76 79 80 83 84 85 91 92 93 94 95 96 97 98 602 53 55 56 57 80 733 37 38 39 41 41 42 44 45 46 49 50 52 94 99 862 63 64 74 80 85 87 91 96 97 900 03.

1002 03 04 08 09 10 11 48 160 62 63 66 68 69 70 71 77 82 83 84 86 87 88 94 95 96 97 99 200 03 04 06 07 09 11 17 18 19 21 22 25 26 27 28 29 90 345 47 51 57 63 439 41 43 45 46 49 50 51 52 54 518 62 63 630 31 32 34 38 41 43 44 45 49 93 754 58 61 62 83 84 811 15 17 18 21 22 93 95 98 99 902 03 04 05 06 08 09 11 12 2007 10 15 19 20 23 26 27 28 29 30 94 95 96 97 102 05 06 69 71 72 76 79 239 97 300 02 80 85 87 91 92 458 59 62 63 551 53 57 60 61 62 63 64 67 69 74

2575 76 78 79 80 84 87 88 90 835 86 87 88 90 91 92 93 94 96 97 701 02 37 38 44 854 56 59 61 62 66 67 69 971

3016 18 25 27 29 31 34 37 38 81 118 19 25 28 30 32 38 37 39 42 43 45 46 50 54 55 226 53 58 61 64 303 12 15 17 18 19 20 24 29 69

ఎకనామిక్ థియరీ, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇండియా: 103 05 08 82 85 86 90 92 93 94 99 203 06 75 77 311 17 22 32 77 421 23 70 553 62 94 604 59 82 743 94 95 802 06 63 70 71 74 83 89 94 99.

1007 44 54 64 70 175 78 83 93 96 200 06 10 16 91 350 84 430 34 35 40 52 94 564 694 755 56 805 16 22 43 908 51

2012 22 33 104 76 294 95 96 302 03 79 84 414 47 49 50 58 91 551 58 737 47 940

3029 76 78 117 21 22 24 26 27 29 31 44 213 31 33

బిజినెస్, ఆర్గనైజేషన్: 188 89 97 211 12 302 06 13 24 25 26 31 33 34 77 416 21 24 27 30 31 71 560 68 70 72 73 78 80 84 89 90 654 59 60 705 07 35 38 39-A 43 95 862 95 902 06

1010 61 185 223 329 455 518 62 693 816 835 86 88 90 99 900 06 09 10 48 51

2012 15 19 31 100 03 79 80 81 84 86 87 292 95 97 303 90 452 64 91 92 552 65 73 77 78 83 84 688 89 90 92 98 732 41 43 855 940

3020 23 124 258 61 63 317 23 26 28

ఈ క్రింది నెంబర్ల పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

209 214 478 753 1355 1545 2932 3149 3251 3364.

క్రింది నంబర్ల పరీక్షా ఫలితాలు నిలుపు చేయబడినవి.

867 875 884 1830 2032 2566 2568.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

యమ్. డి. పరీక్షా ఫలితాలు

విశాఖపట్నం, జూలై 3

1968 జూన్‌లో జరిగిన (ఆంధ్ర యూనివర్సిటీ) యమ్. డి. డిగ్రీ పరీక్షలో కృతార్థులయిన వారి నెంబర్లు ఈ దిగువ యిస్తున్నాం. —సం॥

యమ్. డి. డిగ్రీ పరీక్ష

ప్రాసెక్టల్ మెడిసిన్‌తోనూ బ్రాంచి I మెడిసిన్: 1 2 4 5 9 10 25 50 62 67 69 72 76 80.

బ్రాంచి II-A పాథోలజీ: 30 మాత్రం.

బ్రాంచి II-B బాక్టీరియోలజీ: 85.

బ్రాంచి III అప్లయిడ్ ఫిజిక్స్ అండ్ గైనకాలజీ: 34 43 88 97.

బ్రాంచి V - పీడియాట్రిక్స్: 113.

ఈ దిగువ పరీక్షా తర్వాత ప్రకటించబడినవి: 58 79 86 105 119

అప్లయిడ్ అండ్ గైనకాలజీలో డిప్లొమా: 222 24 25 37.

239 నెంబరు ఫలితం తర్వాత ప్రకటిస్తాడు.

ఆప్షనల్ మాలజీలో డిప్లొమా

పార్టు II - ఎవరూ లేరు.

ఎనస్థీషియాలో డిప్లొమా: 212 14 30

జనరల్ సర్జరీలో డిప్లొమా: 217 19 20 21 34

యమ్. యస్. డిగ్రీ (జనరల్ సర్జరీ): 123 31 34 43 46 50 74 76 77 87 92

ఆర్థోపెడిక్స్ పార్టు I: 162 63 205 07

పార్టు II: 161 62 63 207 08 09 10

ఆప్షనల్ మాలజీ-పార్టు I: 154 56 57 97 200 01

ఓటోరినోలారింగోలజీ-పార్టు I, ఎవరూ లేరు.

కళ్ళ ఆరోగ్యంలో డిప్లొమా: 232 33.

లారింగోలజీ, అండ్ ఆటోలజీలో డిప్లొమా: పార్టు II 228 మాత్రమే.

యం. యస్. సి (ఫైనల్)

న్యూక్లియర్ ఫిజిక్స్ ఫైనల్

ఎకము శ్రేణి: 372 80 81 82 83

ద్వితీయ శ్రేణి: 367 68 69 73 75 76 77 84 85 87 88 89 90 91 92 98.

ఈ దిగువ నెంబర్లు పరీక్షా తర్వాత ప్రకటించబడతాయి.

378 379 394 400

విజయవాడ లయన్స్‌క్లబ్

నూతన కార్యవర్గం పదవీ స్వీకారం

విజయవాడ, జూలై 3

విజయవాడ లయన్స్‌క్లబ్ 1968-69 సంవత్సర నూతన కార్యవర్గ పదవీ స్వీకారం నిన్న ప్రత్యేక సమావేశంలో జరిగింది. డిప్యూటీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి. సి. నెట్ యస్. సుబ్బారావు పదవీ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు.

డాక్టర్ సుబ్బారావు అహోవతులు వందారు శ్రీయుతులు పి. నారాయణరావు (అధ్యక్షులు) హరికృష్ణన్, రాధాకృష్ణమూర్తి, వీరంజీవరావు (ఉపాధ్యక్షులు) పాండురి (కార్యదర్శి) ధర్మచంద్ వినాకియ (సంయుక్త కార్యదర్శి), మిలాప్‌చంద్ జాతియా (కోశాధికారి)లు, ఇంకా మరి 8 మంది లయన్లు తమ తమ పదవులు స్వీకరించారు. అనంతరం పి. రామచంద్రరావుకి పూలు కప్పారు. శ్రీ పి. నారాయణరావు అతిథ్యాన్ని విందు జరిగాయి (పి. పి.)

భారత్ షిప్పింగ్ కార్పొరేషన్‌కు అదనంగా ఓడలు

బొంబాయి, జూలై 2

వస్తుతంవున్న 52 ఓడలు గాక భారత షిప్పింగ్ కార్పొరేషన్ మరో 3 ఓడల్ని సమకూర్చుకున్నది.

ఈ మూడింటినీ జర్మనీనుంచి కార్పొరేషన్ కొన్నది. అయితే ఇవి మూడు పాతఓడలే. వీటికోసం కార్పొరేషన్ రవాణాశక్తి 4.64 లక్షల టన్నులు అయింది.

మరో 29 ఓడలకోసం ఈ సంస్థ విదేశీ, స్వదేశీ నౌకా నిర్మాణ కంపెనీలకు ఆర్డరు యిచ్చింది. నూతన మార్గాలలో కంపెనీ నౌకలను నడిపే విషయమై యిప్పుడు పరిశీలన జరుపుతున్నామని కార్పొరేషన్ ప్రతినిధి అన్నారు.

వ్యవసాయ కార్మికుల సాంఘిక భద్రతా పథకాలు

భారత్ అశక్తత

న్యూఢిల్లీ, జూలై 2

వ్యవసాయ కార్మికులకు సాంఘిక భద్రతా పథకాలను భారతదేశం అమలుజరపలేదని, ఢిల్లీ ప్రభుత్వ ప్రతినిధి అంతర్జాతీయ కార్మిక సమావేశ సమావేశంలో చెప్పారు.

ఈ సమావేశం జెనీవాలో జరిగింది. వ్యవసాయ కార్మికులకు నియోగ్య భృతి, ఆరోగ్య రక్షణ సౌకర్యం, వారి పిల్లలకు వైద్య సదుపాయం లాంటివి కల్పించవలసిన అవసరాన్ని భారత ప్రభుత్వం గుర్తించిందని అయితే ఆయా పథకాల అమలుకు శక్తి కలిగిన పట్టి ఈ పథకాలు అమలు జరుగగలవని అన్నది. భారతదేశానికి యిబ్బందులే పథకాలను వ్యవసాయ కార్మికులకు అమలు జరపగల శక్తి లేదని భారత ప్రతినిధి అన్నారు.

పారిస్ శాంతి చర్చలు

సైగాన్ ప్రధాని ఉక్రోషం

సైగాన్, జూలై 3

పారిస్ శాంతి చర్చలవల్ల ప్రయోజనం ఏమీలేదు. ఆ చర్చలవల్ల కమ్యూనిస్టులకు ప్రచారం లభిస్తున్నది అని సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వ ప్రధాని యీ వారం ఒక విదేశీ పత్రికకు యిచ్చిన యింటర్వ్యూలో వాపోయారు.

జాన్సన్‌కు వియత్నాంలో ఒక నిర్దిష్ట విధానం అంటూ లేదు. అతడు పూర్తిగా దుర్బలుడు అని అతడు విమర్శించారు.

సైగాన్ ప్రధాని అమెరికా రాయబారి బంకర్‌ను వుద్దేశించి. "మమ్మల్ను అనవసరంగా వదులవద్దు అంటున్నారు. మీరు వున్నంత లందగొండితనం మరెక్కడా లేదు. మీరు యిక్కడకువచ్చింది మమ్మల్ని ఉద్ధరించడానికి కాదు. మీ అంతర్జాతీయ వ్యూహంలో భాగంగా మీరిక్కడ వున్నారు" అన్నట్టు కొన్ని సైగాన్ పత్రికలు రాశాయి.

పాకిస్తాన్ పరిశ్రమలకు ఫ్రాన్స్ తోడ్పాటు

న్యూఢిల్లీ, జూలై 3

పాకిస్తాన్‌లో పలు పరిశ్రమల స్థాపనకు ఫ్రాన్స్ సుముఖంగావుందనీ యిందుకనుగుణంగా ఒక ఒప్పందం కూడా యీ వారమే కుదిరిందనీ పాకిస్తాన్ రేడియో నేడు ప్రసారం చేసింది.

పాక్ వాణిజ్య, పరిశ్రమల మంత్రి సమాజ్య ప్రతినిధులు విన్న కరాచీలో దక్షిణ కొరియా వాణిజ్య ప్రతినిధులతో ఆర్థిక సమావేశాలు జరిగాయి. పరిశ్రమల విస్తరణలో రెండు దేశాలు పరస్పరం సహకరించుకునే అవకాశంవుంది అని కూడా ఆ రేడియో తెలిపింది.

లేవర్, ఏప్, గ్రెచ్నెర్‌లు సెమీ ఫైనల్స్‌కు చేరిక

వింబుల్డన్ పురుషుల సింగిల్స్‌లో

వింబుల్డన్ (ఇంగ్లండ్) జూలై 2

వర్జీనియాకు చెందిన ఆర్థర్ ఏష్ హాలెండ్‌కు చెందిన టామ్ ఓకర్‌ను 7-9, 9-7, 9-7, 6-2 తో ఓడించి ఇక్కడ జరుగుతున్న ఓపెన్ వింబుల్డన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేడు సెమిఫైనల్స్‌కు చేరుకున్నారు

ఆస్ట్రేలియాకు చెందిన రాడ్ లేవర్ కూడా అమెరికాకు చెందిన డెక్స్టర్‌ను 4.6, 6.3, 6.1, 4.6 6.2 లో ఓడించి సెమిఫైనల్స్ చేరాడు.

నేటి ఈ పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో క్లాస్ గ్రేచ్నెర్ (అమెరికా) రెమూర్ (దక్షిణ ఆఫ్రికా)ను 6.2, 6.0, 9.7తో ఓడించాడు.

స్త్రీల సింగిల్స్ (నాల్గవ రౌండ్)

గ్రేట్ ఏన్ జోన్స్ (బ్రిటన్) హెలెన్ గార్లే (ఆస్ట్రేలియా)ను 6.3 6.1తో ఓడించారు. ఫ్రాంకోయిసర్ (ఫ్రాన్స్) ఫాటి హోగన్ (అమెరికా)ను 6.2, 6.2 తో ఓడించారు.

పురుషుల డబుల్స్ (మూడవరౌండ్)

కెనరోనీవాల్, పెస్టోలా (ఆస్ట్రేలియా)లు మక్కికోకు చెందిన ఆండోబట్ పాలాపాక్స్‌ను, యుగోస్లావియాకు చెందిన విక్కిస్టాన్‌ను 6.8, 6.4, 6.2, 7.5 లో ఓడించారు.

కెన్ ఫ్లెచర్ (ఆస్ట్రేలియా) మాన్యూల్ సంతానా (స్పెయిన్)ను జోస్ ఆరిల్లా, మిగూల్, ఓరాంటిస్(స్పెయిన్)లను 6.2, 8.0, 6.2 లో ఓడించారు.

ఫ్రాన్స్‌లో అమెరికా రాయబారి గెలుపు

ఫ్రాన్స్‌లో అమెరికా రాయబారి జాన్ కెన్నెడీ రాబర్ట్ కెన్నెడీలకు బావమరిదియైన సార్జెంట్ శ్రీవర్ నేడు రాజధాని నూలు వద్దని వింబుల్డన్ లాన్ టెన్నిస్ మైదానంలో పాల్గొని గెలుపు సాధించాడు.

శ్రీవర్ అమెరికా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబ్ కెర్రెన్‌ను తలపి ఆడి దక్షిణాఫ్రికాకు చెందిన నెగెర్‌సార్వాన్, అలెంటీనాకు చెందిన ఓటోసాన్‌టోరాలను 6.2, 6.2 తో సీనియర్ డబుల్స్ మొదటి రౌండులో ఓడించి గెలిచాడు.

వియత్నాం శాంతి సంభాషణలలో పాల్గొనేందుకుగాను శ్రీవర్ రేపు పారిస్ వెళ్ళనున్నాడు. "వీలైనట్లయితే నేను మరలా వచ్చి ఈ సీనియర్ టోర్నమెంట్‌ను పూర్తి చేస్తాను అన్నారాయన."

సోవియట్ క్రీడాకారుల పై క్రమశిక్షణ

సోవియట్ క్రీడా వ్యవస్థ వియత్నామ్‌ను, ఏథెన్సు ధిక్కరించిన కారణంచే సోవియట్ లోని నలుగురు ప్రముఖ క్రీడాకారులను సోవియట్ క్రీడా జీవితం నుండి పూర్తిగా తొలగిస్తూ క్రీడా సంఘం కేంద్ర కమిటీ అధికారపూర్వకంగా ప్రకటించింది.

ఒలెగ్ ఫెథేర్ పవలోవ్, వెయిట్ లిఫ్టు అలెగ్జీ నాథోవ్, ఫుట్‌బాల్ జోవెస్ సాబూ, స్పిరిండర్ ఫెడోర్ పాంక్రాట్యోలోవ ఈ విధంగా తొలగించబడ్డారు.

థాయ్‌లో 1970 ఆసియా గేమ్‌లు

బాంకాక్, జూన్ 2

1970 ఆసియా క్రీడా పోటీలను నిర్వహించడానికి థాయ్ లాండ్ మంత్రివర్గం నేడు అంగీకరించింది.

థాయ్ ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రభుత్వ ప్రతి

పశ్చిమ జర్మనీతో జపాన్ చర్చ

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకంచేసే విషయం

టోక్యో, జూలై 3

"అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం మీద తాను సంతకం చేసేముందు జపాన్ పశ్చిమ జర్మనీని సంప్రతిస్తుంది" అని నిన్న యిక్కడ జపాన్ ప్రభుత్వం ప్రకటించింది.

ఈ ఒప్పందం ముసాయిదా రచనదశలో వుండగానే యీ రెండు దేశాలు దానికొన్ని అభ్యంతరాలు చెప్పాయి.

టోక్యోలోని సోవియట్ రాయబారి నిన్న జపాన్ విదేశాంగ మంత్రిని కలుసుకుని అణ్వస్త్ర నిరాయుధీకరణ గురించి సంప్రదించారు.

నాలుగో ప్రణాళికపై ప్రతిపక్ష నాయకులతో చర్చలు

న్యూఢిల్లీ, జూలై 3

నాలుగో ప్రణాళిక రూపురేఖలను గురించి ప్రణాళికా సంఘంతో చర్చలకై వివిధ పార్టీల నాయకులను ప్రభుత్వం ఆహ్వానించింది. అందుకు వారామోదించారని, త్వరలో ఈ చర్చలు జరుగుతాయని తెలుస్తున్నది.

కమ్యూనిస్టు పార్టీ చైర్మన్, మార్క్సిస్టు పార్టీకార్యదర్శి, ఎస్. ఎస్. ఎ. పి. ఎస్. పి. పార్టీల అధ్యక్షులు. జనసంఘ్ అధ్యక్షుడు తదితరులకు ప్రభుత్వం ఆహ్వానాలందింపింది.

అగర్తలా కుట్ర కేసు

ప్రజాతంత్ర ఉద్యమంపై పాక్ పాలకుల మాతుకం

పాకిస్తాన్ పాలకవర్గం. తూర్పు పాకిస్తాన్‌లో అగర్తలా కుట్ర కేసు అంటూ, ఈ మాసారంభంలో ఢాకాలో పారంభించిన కేసు తీరు చూస్తుంటే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నాటి కుట్ర కేసుల తరంగం స్ఫురణకొస్తుంది. పాకిస్తాన్‌లో, ముఖ్యంగా తూర్పు పాకిస్తాన్‌లో ఎంతోకొంత బలంగావున్న ప్రజాతంత్ర ఉద్యమాన్ని, అందునా అత్యాధికంలో స్వయం ఎరిపాలన కోసం పోరాడుతున్న ఆందోళనను అణచివేయడమే పాక్ పాలకుల లక్ష్యమని యిట్టే బోధపడుతుంది.

భారత దేశంమీద ఎప్పుటికప్పుడు ఏదో ఒక రకమైన విద్వేషం రెచ్చగొట్టి, తాత్కాలికంగా తమవ్యాపం గడుపుకోవడం అయూబ్ పాలనకు పరిపాటే.

నిందితులు: అప్రూవర్లు

ఈ కేసులో నిందితులు మొత్తం 35 మంది. వీరిలో 27 మంది సైనిక సర్వీసులో (7 గురు సైనిక అధికారులు) వున్నవారు. ఐదుగురు సివిల్ ఉద్యోగులు. ఐదుగురు రాజకీయ కార్యకర్తలూను. వీరు గాక మరో పదకొండు మంది అప్రూవర్లు. అంటే మొదట యీ "కుట్ర"లో పాల్గొని తరువాత ప్రభుత్వం ఎదుట చేరిపోయినవారు. వీరిలో ముగ్గురు పౌరులు. మిగతావారు సైనికోద్యోగులూను. నిందితుల్లో ప్రధాన వ్యక్తి షేక్ ముజీబుర్ రహ్మాన్. అవామీ లీగ్ నాయకుడు: తూర్పు పాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్‌కు బలమైనరాజకీయ ప్రత్యర్థి. ఈయన రెండు సంవత్సరాలుగా జైలులో ఉన్నాడు. అయినా యీయనను కూడా యీ కేసులో యిరికించారు.

ఈ కేసు విచారణ యీ మాసం మొదటో పాకిస్తాన్ న్యాయస్థానాల్లో అంటే అయూబ్‌ఖాన్‌కు బలమైనరాజకీయ ప్రత్యర్థి, ఈయన రెండు సంవత్సరాలుగా జైలులో ఉన్నాడు. అయినా యీయనను కూడా యీ కేసులో యిరికించారు.

ఈ కేసు విచారణ యీ మాసం మొదటో పాకిస్తాన్ న్యాయస్థానాల్లో అయూబ్‌ఖాన్‌కు బలమైనరాజకీయ ప్రత్యర్థి. ఈయన రెండు సంవత్సరాలుగా జైలులో ఉన్నాడు. అయినా యీయనను కూడా యీ కేసులో యిరికించారు.

ఈ కేసు విచారణ యీ మాసం మొదటో పాకిస్తాన్ న్యాయస్థానాలముందు విచారణకు పెడదామని ఆలోచనలు కల్పిస్తూ పాక్ జాతీయ జనసమితి యిటీవలే కిక్కిరుగతిలో సవరణ ఆమోదించుకోగలిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూటర్‌గా పని చేస్తున్న వ్యక్తి మంజూర్ ఖాదర్ అనే ఆయన. ఆయన అయూబ్‌ఖాన్ అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లో విదేశాంగ మంత్రి. ఎక్కిన పాకిస్తాన్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి

అఖియోగం

నిందితులు సైనిక అధికారుల్లో తిరుగుబాటు జరిపి, తూర్పు పాకిస్తాన్ స్వతంత్ర రాజ్యంగా ఏర్పాటు చేయడానికి కుట్ర చేశారు. ఇందుకు అయూబ్ సహకారం ద్వారా, పశ్చిమ పాకిస్తాన్ నుండి కేంద్ర ప్రభుత్వ బలగాలు వచ్చి దాడి చేయ వీలేర్పడిందా అవసరమైన సహాయం కొరకు వారు భారత దేశం నుండి హామీ పొందారు. ఇదీ ప్రాసిక్యూషన్ అభియోగం సారాంశం.

ఈ కుట్రకు 1964 లోనే, లెఫ్టినెంట్ కర్నల్ మొహమ్మద్ హుస్సేన్ అనే పాక్ నౌకాదళ ఉన్నతాధికారి ఒకరకు కరాచీలో అంకురార్పణ గావించాడు. ఇతడూ మరి కొందరు కలిసి 'అవామీలీగ్' నాయకుడైన ముజీబుర్ రహ్మాన్ రాజకీయ నాయకత్వం స్వీకరించారు. తరువాత తూర్పు పాకిస్తాన్ యేర్పాటు ఉద్యమానికి మూలపురుషుడు అని ప్రాసిక్యూషన్ అభియోగం.

భారత హై కమిషనర్ పాత్ర?

కుట్రదారులు గత నాలుగేళ్లలో కరాచీ, ఢాకా, చిట్టాగాంగ్ మొదలైన ప్రదేశాల్లో పలు సమావేశాలు జరిపారనీ భారత హైకమిషనర్ శ్రీ పి. యన్. ఓఝా అగర్తలాలో యేర్పాటు చేసిన సమావేశంలో యీ కుట్ర పథకం పూర్తి అయిందనీ, ప్రాసిక్యూషన్ న్యాయవాదిచెప్పారు కుట్రదారులనుండి తనకు మైత్రిహామీనీ, రాబట్టుకుని శ్రీ ఓఝా వారికి భారత ప్రభుత్వం తరపున పూర్తి తోడ్పాటు వాగ్దానం చేశాడనీ, వారికి అవసరమైన ద్రవ్యసహాయం అందచేశాడనీ కూడా ప్రాసిక్యూటర్ చెప్పాడు.

(ఓఝాపై పాకిస్తాన్ ప్రభుత్వం కొన్ని ఆరోపణలు చేసి, అతణ్ణి తన దేశంనుండి తిరిగి పిలిపించు కోవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరింది. శ్రీ ఓఝా యీసంవత్సరం జనవరిలో స్వదేశానికి తిరిగి వచ్చాడు.)

1967 అక్టోబర్‌లో డబ్బు లావాదేవీల విషయంలో కుట్రదారుల మధ్య కలతలు రేగడంతో యిందులోని భాగస్వాములు ముగ్గురు వేరువేరు ప్రభుత్వానికి యీకుట్రకు సంబంధించిన సమాచారం తెలియజేశారని అతడు చెప్పాడు.

ప్రథమ ఘట్టం సమాప్తి

శ్రీ ముజీబుర్ రహ్మాన్‌తోసహా నిందితులంతా తాము నేరులేనివనీ ట్రిబ్యునల్ ముందు వాఙ్మూలాలు యిచ్చారు. ఇంతటితో కేసు ప్రథమ ఘట్టం ముగిసింది. జూలై 18 కి వాయిదా పడింది.

అయూబ్ పాలకవర్గం యీ కేసుద్వారా సాధించదలచిన గోరుచుట్టు రాజకీయ ప్రయోజనం ఏమిటో స్పష్టపడ్డ.

తూర్పు పాకిస్తాన్ మేధావి వర్గాలలో అయూబ్ తన్నపట్ల సర్వత్రా విరసన వ్యక్తమౌతున్నది. ఎలుగుబంటి ఢిఫెన్స్ పాలసీలో ముందుకొస్తున్నాడు నిందితుల తరపున ఎలుగుబంటి ప్రయత్నం ఒక డిఫెన్సు కమిటీని ఏర్పాటు చేస్తున్నాడు.

ఈ కేసు పర్యవసానం ఏమైనా, తూర్పు పాకిస్తాన్‌కు స్వయం పరిపాలనా ప్రతిపత్తి కావాలనే వుద్యమం మరింతగా బలపడే తీరుతుంది.

సహజ ధోరణిలో చైనా వ్యాఖ్య

పెకింగ్, జూలై 3

అణు రాకెట్ మిసైల్ ప్రయోగాన్ని అమెరికా పెట్టేందుకు త్వరలో రష్యా, అమెరికాల మధ్య చర్చలు జరుగుతాయన్న వార్తపై నవచైనా వార్తాసంస్థ వ్యాఖ్యానిస్తూ, పై రెండు దేశాల నిష్పక్ష వ్యతిరేక కలయికకు ఇది మరొక నిదర్శనమని విమర్శించింది

ప్రభుత్వసహాయంలో జాప్యం

నాగార్జునసాగర్, జూలై 1

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకా అనంతారం గ్రామంలో సుమారు 10 రోజుల క్రితం వరితప్పిన గారిపేట 32 యిళ్ళ కప్పులు పూర్తిగా లేదిలోపూలు తప్పులపై అనుమతి పేపరులేకుండా ఎందుకూ పనికి రాకుండా యిక్కడికి వచ్చాయి

ఇందువల్ల సుమారు రు.1,000 దాకా నష్టం సంభవించింది. దీనికి ఎమ్మెల్యేకారం ఇస్తే పేరు హరిజనులవి. ఈ విషయ అనంతరం తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గురం యాదగిరిరెడ్డి తహసీల్దారుకు మెమొరాండం యిచ్చి పరిస్థితి వివరించారు కాని యింతవరకు గ్రామస్థులకు ఎట్టి సహాయం అందించలేదు. వెంటనే ప్రభుత్వం సహాయం యివ్వాలని కోరుతున్నారు.

అదనపు పన్ను వాపసుకు విజ్ఞప్తి

ఖమ్మం జిల్లా గీత పనివారి సంఘ అధ్యక్షుని చే

ఖమ్మం, జూలై 2

తెలంగాణా ప్రాంతంలో కల్లుగీతవెల్లపై హెచ్చించిన కొత్తచోట్ల నూటికి నూరుశాతం మరికొన్నిచోట్ల 25 శాతంవున్నను. కొంత మందికి యిచ్చిన హైకోర్టు స్టే ఉత్తరవు మేరకు అందరికీ పన్ను తగ్గించాలనీ, లోగడ చెల్లించిన హెచ్చుపన్నులు వాపసుయివ్వాలనీ ఖమ్మంజిల్లా గీతపనివారి సంఘఅధ్యక్షుడు శ్రీ వంపట రామారావు డిమాండ్ చేస్తున్నారు.

ఇంకా ఆయన యిలా తెలియజేశారు.

ప్రభుత్వం విధించ కల్లుగీతవెల్లపై పన్నుకు 8/ల నుండి రు. 18/వరకు పెంచింది. లోగడ రు. 6.52 నుండి రు. 11.64 పన్నులు వుండేవి.

జిల్లాలో పెరకపిన ప్రాంతాలైన బూర్గంపాడు తాలూకాలోను, ఇల్లెందు కొత్తగూడెం తాలూకాలోని కొన్ని ప్రాంతాలలోను ఒకేసారి యీతవెల్లపై పన్నుమరు. 4/ లను రు. 8/ లకు తాడివెల్లపై రు. 4/ లను రు. 10/ కి పెంచివేశారు. ఈ పద్ధతిగా పన్నులు పెంచడంవల్ల పేదగీత పారామికులు నడుపుతున్న సహకార సంఘాలపైన, ఇతరులపైన అదనపు భారం పడింది.

కొందరు పాటదారు, కొన్ని గీతపారామిక సంఘాలు పైకి తప్పుపను హైకోర్టులో సవాలు చేశారు. వారి పిల్లు ప్రకారమే పన్నులు వసూలు చేయాలని హైకోర్టు స్టే ఉత్తరవు ఇచ్చింది. ఆ ఉత్తరవును అందరికీ వర్తింపచేయడానికి ప్రభుత్వం అంగీకరించడంలేదు.

అందుచేత హైకోర్టు స్టే ఉత్తరవును అందరికీ వర్తింపచేసి యింతవరకు కట్టిన అదనపు పన్నులను వాపసు యివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశాను.

విశాఖలో ఆహార కార్పొరేషన్ కార్మిక సమ్మె

విశాఖపట్టణం జూలై 3

భారత ఆహార కార్పొరేషన్‌కు చెందిన 4 వందల మంది కార్మికులు నిన్న యిక్కడ సమ్మె చేశారు వారు తమకు బోనస్ చెల్లించవలసాలని డిమాండు చేస్తున్నారు

ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ

సి. డి. & కోపరేషన్

టెండరు నోటీసు

No. 3/13/68 - PUR I : 200

మెటీరియల్స్ కాటన్ సీడ్ ఆయిల్ కేక్ Undec) గ్రేడ్ II సప్లయి చేయుటకు టెండర్ డిపాజిట్లు ఆఫ్ వర్షిత మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ అగ్రికల్చరల్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అండ్ కోపరేషన్ (డిపార్టుమెంటు ఆఫ్ ఫుడ్) ఆర్డర్ వర్షిత. ఆర్గనైజేషన్, కృషిభవన్, న్యూఢిల్లీ - 1 వారికి 29-7-1968 వ తేదీ సాయంత్రము 3 గంటల్ల వరకు కోరబడుచున్నవి. టెండరు ఫారము నెట్ ఒకటికి రు. 8/. లు నగదుగా గాని, మనియార్డరు ద్వారా గాని చెల్లించాలి. ఎ. యస్. వి. స్పెసిఫికేషన్ నెం. 138 ప్రకారం సప్లయిలు 28.8.68 వ తేదీనాటికి చేయాలి. ఇతర వివరములకు 10.7.1968 వ తేదీ నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి

Davp 537 (39)/68

ఐస్ & ఐస్‌ప్రూటు మాన్యుఫాక్చరింగు ఇండస్ట్రీస్ వారికి

విజ్ఞప్తి

ఆన్యూల్ ఐస్ ఫ్రూట్ ఇండస్ట్రీస్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌వారు గుర్తింపు ఇండస్ట్రియల్ యూనిట్లను కోరినవారికి యిచ్చినప్పటికి ఆంధ్ర ఎడిబుల్ ఎల్జిన్‌నిటి లోపల నాకు పాతపద్ధతులు వస్తున్నవి. ఇండస్ట్రీ కానీ నెట్ యిచ్చుకో కరెంటు మూవిబిల్ రేటును 22 పైసలనుండి 45 పైసలకు పెంచి, యింకా మీరు గోవారి గుంటూరు, ఎర్రగుంటపాలెం, కృష్ణాజిల్లాలో గత ఆరు నెలలనుండి మిరపపండ్ల ఏ యూనిట్ చేయుటకు ప్రారంభించినారు.

మనవేత 10 నుండి గ్యారంటీ తీసుకొని ఈ విధముగా యిస్తున్నారు వారిపై కార్యవర్గ ఆదాయము కాగ ఆంధ్రప్రదేశ్‌లో అన్ని కంపెనీలవారు ప్రభుత్వమువారికి విజ్ఞప్తిచేసి వారు యిచ్చిన సూచనలు ఆధారంగా తీసుకొనవలసినదని విన్నవించడమైనది.

మూనిసిపల్ తరపున

సుధా అండ్ కో

స్టేషనరీ, గుంటూరు.

3.7.68

విశాఖలో ఆహార కార్పొరేషన్ కార్మిక సమ్మె

విశాఖపట్టణం జూలై 3

భారత ఆహార కార్పొరేషన్‌కు చెందిన 4 వందల మంది కార్మికులు నిన్న యిక్కడ సమ్మె చేశారు వారు తమకు బోనస్ చెల్లించవలసాలని డిమాండు చేస్తున్నారు

అధికారుల పనితీరు

ఖమ్మం జిల్లా క